


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 24 | గురువారం 13 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 24 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 13 THURSDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## ఏపీ మంత్రి నారా లోకేశ్ ను కలిసిన సిఫీ సీఎండీ రాజు వేగేశ్న



విజయవాడ :సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న నేడు ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. విశాఖపట్నంలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటు గురించి చర్చించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా రాజు వేగేశ్న ను మంత్రి నారా లోకేశ్ కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను ఆయనకు వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఇతర ఐటీ విధానాల గురించి రాజు వేగేశ్నకుతెలిపారు. నారా లోకేశ్ తో భేటీ సందర్భంగా రాజు వేగేశ్న ఏపీలో పెట్టుబడులకు సుముఖత వ్యక్తం చేశారు. సిఫీ సంస్థ ఫార్చ్యూన్-500 కంపెనీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

## జగన్, షర్మిల వివాదం ముగిసిపోవాలని కోరుకుంటున్నా: శైలజానాథ్



విజయవాడ :ఎన్డీయే ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని... వాటిని ఎదిరించేందుకు తాను వైసీపీలో చేరానని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. తనను సాదరంగా, ప్రేమ పూర్వకంగా పార్టీలోకి ఆహ్వానించిన అందరికీ ధన్యవాదాలు చెబుతున్నానని తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నా, ఆయన కుటుంబం అన్నా తనకు ఆరాధనా భావం ఉందని చెప్పారు. జగన్, షర్మిల మధ్య జరుగుతున్న వివాదం ముగిసిపోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలను చూసి ఎన్డీయేకి రాష్ట్ర ప్రజలు అధికారాన్ని ఇచ్చారని... ఆ హామీలను అమలు చేయలేమననే విషయం చంద్రబాబుకు తెలియదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని... శాంతిభద్రతల బాధ్యత డిప్యూటీ సీఎం పవన్ తీసుకోవాలని... యాత్రల పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని అన్నారు.

## నాలుగేళ్ల తర్వాత తిరిగి కాంగ్రెస్‌లో చేరిన ప్రణబ్ ముఖర్జీ తనయుడు

విజయవాడ : దివంగత ప్రణబ్ ముఖర్జీ తనయుడు, లోక్ సభ మాజీ ఎంపీ అభిజిత్ ముఖర్జీ మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన నాలుగేళ్ల క్రితం తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈరోజు పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకున్నారు.ఈ సందర్భంగా అభిజిత్ ముఖర్జీ మాట్లాడుతూ, కాంగ్రెస్ వ్యక్తి ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీలోకే తిరిగి వస్తాడని ఆయన అన్నారు. అది సహజమే అన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడటం పొరపాటు అని, అందుకు చింతిస్తున్నానని అన్నారు.అభిజిత్ ముఖర్జీ రాజకీయాల్లోకి రాకముందు ప్రముఖ కార్పొరేట్ సంస్థల్లో పని చేశారు. ప్రణబ్ ముఖర్జీ 2012లో రాష్ట్రపతి అయ్యాక బెంగాల్‌లోని జాంగీపూర్ నుండి ఎంపీగా ఎన్నికయ్యారు. 2014లో లోక్ సభ ఎన్నికల్లోనూ అదే స్థానం నుంచి విజయం సాధించారు. 2019లో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. 2021 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ గెలుపొందిన తర్వాత అభిజిత్ ముఖర్జీ ఆ పార్టీలో చేరారు.

# అందరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి

**గుంటూరు,:**రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు సీఎం చంద్రబాబు నాయుడు. హెల్త్, వెల్త్, హ్యాపీ సమాజ నిర్మాణమే నినాదంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడిందని, ముఖ్యంగా వైద్యరంగం కుదేలైందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించే దిశగా కసరత్తు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...మంగళగిరి ఎయిమ్స్‌కు చుక్క నీరివ్వలేని వారు మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర విజన్ 2047తో 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళ్తున్నామన్నారు.

**వైద్యరంగంలో కిమ్స్ ది ప్రత్యేక స్థానం:**'2000 సంవత్సరంలో నెల్లూరులో నేను కిమ్స్ ను ప్రారంభించాను. కిమ్స్ వ్యవస్థాపకులు బొల్లినేని భాస్కరరావు ఎదిగిన తీరు స్ఫూర్తి దాయకం. 25 ఏళ్లలో 5 వేల పడకలకు ఆసుపత్రులను విస్తరించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళలో కిమ్స్ సేవలు అందుతున్నాయి. నెల్లూరు, రాజమండ్రి, విశాఖ, శ్రీకాకుళం, ఒంగోలు, అనంతపురం, కర్నూలులో కిమ్స్ ఏర్పాటు చేశారు. అలాగే, రూ.25 వేల కోట్ల మార్కెట్ షేరు సాధించారు. చెప్పిన మాటలు చేసి చూపిస్తేనే విశ్వసనీయత వస్తుందనడానికి కిమ్స్ భాస్కర రావు ఉదాహరణ. నేడు హెల్త్ కేర్‌లో దేశంలోనే కిమ్స్ మంచి చైన్‌గా తయారైంది. క్రమశిక్షణతో బొల్లినేని ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకం. ఆస్పత్రిలో ప్రతి ఒక్కరికీ షేర్ ఇచ్చారు. 10 వేలమంది కిమ్స్‌లో పెట్టుబడులు పెట్టారు. సంస్థ బాగుండాలంటే అందులో పనిచేసే వ్యక్తుల భాగస్వామ్యం కూడా అవసరమే. తనతో పనిచేసే సిబ్బందిని కలుపుకుని ముందుకెళ్లబట్టే కిమ్స్ ప్రతిష్టాత్మకంగా మారింది. అధునాత సాంకేతికతతో కార్డియాక్, ఆంకాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, అవయవ మార్పిడి సహా 25 సూపర్ స్పెషాలిటీ సేవలు అందిస్తున్నారు. మోకాలి మార్పిడి కోసం రోబోటిక్ సిస్టమ్ అందుబాటులోకి తెచ్చారు. అదనపు రేడియేషన్ ప్రమాదం లేకుండా మెడికల్ టెక్నాలజీ తెచ్చారు' అని సీఎం అన్నారు.




**ఆరోగ్యంపై అవగాహన పెరగాలి:**'ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన పెరగాలి. జీవనశైలి మార్చుకోగలిగితే డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. 1985లో గుండె ఆపరేషన్ కోసం మా మామ ఎన్టీఆర్ అమెరికా వెళ్లారు. మా అత్త బసవతారకం క్యాన్సర్‌తో చనిపోయారు. క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో బసవతారకం పేరుతో క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేశారు. నందమూరి బాలకృష్ణ బసవతారకం ఆస్పత్రిని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. రాబోయే రోజుల్లో డేటా కూడా చాలా ముఖ్యంగా మారుతోంది. మన దగ్గర ఎన్ని కోట్లు ఉన్నాయన్నకాదు ఎంత డేటా ఉందనేది ముఖ్యం. దేశంలో ఎవరి దగ్గర లేని డేటా కిమ్స్ దగ్గర ఉంది. రాబోయే రోజుల్లో డేటానే ప్రపంచాన్ని ఏలబోతోంది. భవిష్యత్‌లో వైద్య రంగంలో డేటా కింగ్‌గా కిమ్స్ భాస్కరరావు మారబోతున్నారు. భారతీయులు అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టించబోతున్నారు.. ఆయుష్మాన్ భారత్‌లో మేము భాగస్వాములమయ్యాము. రోగులకు డిజిటల్ హెల్త్ కార్డులిచ్చి మెరుగైన సేవలు అందిస్తాము. రాష్ట్రంలో 90 శాతం వ్యాధులు ఎలాంటివి వస్తున్నాయి, వాటిని నివారణకు ఏం చేయాలనే దానిపై దృష్టి పెడుతున్నాం. ఈ క్రమంలోనే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. ఇందులో ఏపీని నెంబర్ వన్ చేస్తాం. ప్రధాని పిలుపుతో ఏపీని గ్రీన్ ఎనర్జీకి కేంద్రంగా మార్చబోతున్నాము. ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నాం. పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాము.

**సుస్థిర పాలన తోనే అభివృద్ధి:** 'ప్రతి ఒక్క కుటుంబంలో ఐటీ వ్యక్తి ఉండాలని 1995లోనే చెప్పాను. నా పిలుపును ఎందరో స్ఫూర్తిగా తీసుకున్నారు. నేడు ప్రపంచంలోనే ఎక్కువ ఆదాయం సంపాదించే వారిలో మన భారతీయులు ముందుతున్నారు. వీరిలో ఏపీ పౌరులకే ఎక్కువ ఆదాయం వస్తోంది. నాడు నేను ఐటీ...నేడు ఏఐని ప్రమోట్ చేస్తున్నాను. ప్రతి ఒక్కరూ ఏఐ ఉపయోగిం చుకోవాలి. ప్రపంచాన్ని ఏఐనే శాసించబో తోంది. సమర్థవం తమైన నాయకుడు, సుస్థిర పాలన ఉన్న చోటే సంక్షేమం, అభివృద్ధి జరగుతాయి. అది మన ప్రధాని నరేంద్రమోదీ చేతల్లో చూపించారు. 2004లోనూ టీడీపీ అధికారం లోకి వచ్చి ఉండుంటే ఏపీ అగ్రభాగాన ఉండేది. 2019లో గెలిచినా ఇంతటి విధ్వంసం జరిగేది కాదు. విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్రం ఎయిమ్స్ కేటాయించింది. రూ.300 కోట్ల విలువ చేసే 183 ఎకరాల భూమిని ఎయిమ్స్‌కి కేటాయించాను. దేశంలో ఎక్కడా వాతావరణం మంగళగిరి ఎయిమ్స్‌కి ఉంది. కేంద్రం రూ.1618 కోట్ల వ్యయంతో 960 బెడ్లతో ఆస్పత్రిని నిర్మించింది. ఆస్పత్రిలో నీళ్లు లేక 600 టిప్పర్ల తో నీళ్లు తెప్పిస్తున్నామని ఎయిమ్స్ డైరెక్టర్ నాకు చెప్పారు. పక్కనే కృష్ణా నది ఉన్నా ఎయిమ్స్‌కి నీరు ఇవ్వలేదంటే గత పాలకులను ఏమనాలి..? అది ప్రభుత్వమా..? ప్రాధాన్యతలు తెలియని వ్యక్తులు పాలన చేస్తే ఎలా ఉంటుందో చూశాం.

**పీ 4 విధానంతో పేదరిక నిర్మూలన:** ఉగాది రోజున పీ4 ప్రారంభిస్తున్నాము. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. సంపద పెరిగింది. ఆర్థిక సంస్కరణలపై ఎక్కువగా మట్లాడి ప్రమోట్ చేశా. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధింవచ్చు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. పెన్షన్ ఇచ్చినా, అన్నా క్యాంటీన్‌లో భోజనం పెట్టినా పేదల కోసమే. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

## అతడి గురించి ఏసీబీకి లేఖ రాస్తాను: రఘురామ



విజయవాడ : ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఇవాళ గుంటూరు కోర్టుకు హాజరై కస్టోడియల్ టార్చర్ కేసులో వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న కామేపల్లి తులసిబాబును గత ప్రభుత్వం సీఐడీ లీగల్ అసిస్టెంట్ గా నియమించి, రూ.48 లక్షల ఫీజు చెల్లించారని ఆరోపించారు. హైకోర్టులో 12 సీఐడీ కేసుల విచారణ నిమిత్తం అతడిని లీగల్ అసిస్టెంట్ గా నియమిస్తున్నట్టు పేర్కొన్నారని వివరించారు. సీఐడీ క్రిమినల్ కేసుల విషయంలో హైకోర్టులో ట్రయల్ ఉండదని, కానీ నిబంధనలకు విరుద్ధంగా తులసిబాబుక పదవి అప్పగించారని తెలిపారు. ఈ నియామకం... తులసిబాబుకు అప్పటి సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ కు మధ్య ఉన్న సంబంధాలకు నిదర్శనం అని స్పష్టం చేశారు. తులసిబాబు 2021 అక్టోబరులో బార్ కౌన్సిల్ లో తన పేరు నమోదు చేసుకున్నారని, కానీ, 2020లోనే అతడిని సీఐడీ లీగల్ అసిస్టెంట్ గా నియమించారని వివరించారు. న్యాయవాదిగా కొనసాగేందుకు అర్హత లేని తులసిబాబును లీగల్ అసిస్టెంట్ గా నియమించి భారీమొత్తంలో ఫీజు చెల్లించడంపై ఏసీబీకి లేఖ రాస్తానని రఘురామ వెల్లడించారు.

## భక్తుల మనోభావాలు కాపాడాలి అన్నదే నా ఆవేదన

### ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్



విజయవాడ :'తిరుమల బాలాజీకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఉన్నారు. తిరుమలకు వచ్చే భక్తులు ఎంతో నమ్మకంగా, ఆధ్యాత్మిక చింతనతో వస్తుంటారు. అలా వచ్చే వారి మనోభావాలు గాయపడకూ డదు అన్నదే నా ఆవేదన. తిరుమల లడ్డులో కల్తీ జరగడం నిజంగా దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు మళ్లీ భవిష్యత్తులో జరగకూడదు అన్నదే నా బలమైన ఆకాంక్ష' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. దక్షిణ భారతదేశ ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టిన శ్రీ పవన్ కళ్యాణ్ కేరళలోని చొట్టనిక్కరలో ఉన్న శ్రీ ఆగస్త్య మహర్షి ఆలయం, అగస్త్య ఆశ్రమం సందర్శన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ వ్యవహారంపై ఏర్పాటు అయిన ప్రత్యేక దర్యాప్తు బృందం - ఈ వ్యవహారంలో పాత్ర ఉన్న వాళ్లని అరెస్టు చేయడం కేసు దర్యాప్తులో భాగం. సంతోషించదగిన విషయం. భవిష్యత్తులో కూడా తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో జాగ్రత్తలు పాటించాలి. శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదాల్లో కానీ, ఇతర వ్యవహారాల్లో తగు జాగ్రత్తలు పాటించాలి.

**ఇది నా వ్యక్తిగత పర్యటన**

దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా నా వ్యక్తిగత అంశం. రాజకీయాలకు సంబంధం లేదు. సుమారు నాలుగున్నర సంవత్సరాల క్రితం చెల్లించుకోవలసిన మొక్కుల నిమిత్తం... నా ఆరోగ్యం సైతం అంతగా సహకరించకున్నా రావాల్సి వచ్చింది. కేరళతో పాటు తమిళనాడులో ఉన్న ఆలయాలను దర్శించుకుంటున్నాను. ఎర్ర చందనాన్ని అక్రమ రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. ఎర్రచందనం అమ్మకం విషయంలో దేశం మొత్తానికి నూతన విధానం తీసుకురావాలని కేంద్రాన్ని కోరాము" అని చెప్పారు.

## రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త



విజయవాడ :ముస్లింలకు రంజాన్ మాసం పరమ పవిత్రమైనది. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసం ఉంటూ దీక్ష ఆచరిస్తారు. మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. త్వరలోనే రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ముస్లిం ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగ విధుల నుంచి గంట ముందుగా వెళ్లేందుకు అనుమతి మంజూరు చేసింది. మార్చి 2వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గంట ముందుగా వెళ్లేందుకు వెసులుబాటు కల్పించింది. అన్ని రకాల ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులకు ఈ వెసులుబాటు వర్తిస్తుందని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

## రాజ్యసభకు నటుడు కమల్ హాసన్?



న్యూఢిల్లీ : మక్కల్ నీది మ య్యం (ఎంఎన్ఎం) పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ సినీ నటుడు కమల్ హాస న్ను తమిళనాడులోని అధికార డీఎంకే పార్టీ రాజ్య సభకు పంపించనున్నట్లు సమాచారం. డీఎంకే ఆయనను రాజ్యసభకు నామినేట్ చే యనున్నట్లు స్థానిక మీడి యాలో కథనాలు వెలు వడుతున్నాయి. నేడు కమల్ హాసన్ నివాసానికి రాష్ట్ర మంత్రి పీ.కే. శేఖర్ బాబు వెళ్లడంతో ఈ ప్రచారం ఊపందుకుంది. మంత్రి శేఖర్ బాబు నాలుగు నెలల విదేశీ పర్యటన అనంతరం కమల్ హాసన్‌ను కలిశారు. 2024 లోక్ సభ ఎన్నికలకు ముందే డీఎంకే, ఎంఎన్ఎం మధ్య ఒప్పందం కుదిరిందని చెబుతున్నారు. ఈ ఏడాది జులైలో ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానాల్లో ఒక దానిని ఎంఎన్ఎంకు ఇచ్చేందుకు అప్పుడే అంగీకారం కుదిరిందని తెలుస్తోంది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని సంక్షేమ పథకాలకు ఫార్మర్ రెజిస్ట్రీ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 12 : వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయాలన్న లక్ష్యం తో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆధార్ తరహా లోనే 11 నెంబర్ల తో కూడిన రైతు విశిష్ట గుర్తింపు నెంబర్ ను ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని సంక్షేమ పథకాలకు ఈ గుర్తింపు నెంబర్ కీలకం గా మారనున్నదని బాపట్ల జిల్లా మేజిస్ట్రేట్ మరియు కలెక్టర్ జె. వెంకట మురళీ తెలిపారు. బాపట్ల జిల్లాలో సుమారు 1,44,660 మంది పి.ఎం కిసాన్ లబ్ధిదారులు ఉన్నారని, ఆ రైతులకు ఈ గుర్తింపు నెంబర్ ను కేటాయించ వలసి వున్నది అని తెలిపారు. ఇప్పటి వరకు 15,000 మంది రైతులు ఈ గుర్తింపు నెంబర్ ను నమోదు చేసుకోవటం జరిగినది. జిల్లా లోని రైతులు అందరూ రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తమ ఆధార్ కార్డ్, పట్టాదార్ పాస్ పుస్తకాలు మరియు ఆధార్ నెంబర్ తో లింక్ అయిన చరవాణి లు తీసుకొని వెళ్లి రైతుసేవా కేంద్రం సిబ్బంది ద్వారా ఫార్మర్ ఐడి నెంబర్ ను పొందాలని చూసించారు. జిల్లాలోని 410 రైతు సేవా కేంద్రాలలో జరుగుతున్నఫా ర్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తహసీల్ దారులు మరియు మండల వ్యవసాయ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఫిబ్రవరి 20 వ తేదీ వరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గారు సంబంధింత అధికారులను ఆదేశించడమైనది. ఈ నెంబర్ ను పీఎం కిసాన్, ఆధార్ అనుసంధాన గుర్తింపు కొరకు, యూనిఫైడ్ లాండ్ ఏపిఐ కి అనుసంధానం చేస్తారు కనుక రైతులు అందరూ ఈ విశిష్ట గుర్తింపు నెంబర్ పొందాలని సూచిం చడమైనది. రైతులు తమ సందేహాల నివృత్తి నిమిత్తము, వ్యవసాయు శాఖ జిల్లా కార్యాలయములో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కు గాని 08643293538 మరియు జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ (83310 57062), జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బంది సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రవీణ 8464959370 వ్యవసాయాధికారి 8331056097, ఐ.టి.. కొ-అర్డినేటర్, అనిల్- 7794943538, జూ. సహాయకులు -హేమసుందర్ 8885665578, జు.సహాయకులు ఈసాక్ - 8886323555 ని సంప్రదించ వచ్చును.

# మార్చి లో జరుగనున్న ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 12 : ఎస్ ఎస్ సి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆదేశించారు. ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అనుబంధశాఖల అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా మార్చి 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఎస్ ఎస్ సి పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ ఏడాది బాపట్ల జిల్లాలో 16,799 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, ఇందుకోసం 103 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేశామన్నారు. 1,048 ఉంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. 26 మంది ఏఎన్ఎం లను పరీక్షా కేంద్రాల వద్ద నియమించాలని ఆదేశించారు. అపాస్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 3 నుంచి 15వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 10 కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. 838మంది విద్యార్థులు ఇంటర్ డియట్ పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నియమించామని, ప్రతి కేంద్రం పర్యవేక్షణ కొరకు అధికారులను నియమించామన్నారు. పోలీస్ బందోబస్తు ప్రత్యేకంగా నియ మిం చాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. పగటి ఉష్ణోగ్రత లు అధికమయ్యే అవకాశం ఉన్నందున విద్యార్థుల కొరకు తాగునీటి సౌకర్యం, ప్రాథమిక చికిత్స కిట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలోని మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు ముందస్తుగా చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్ లు ఎట్టి పరిస్థితులలో అనుమతించేది లేదని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. విద్యార్థులే గాకుండా విధులు నిర్వహించే సిబ్బంది సైతం ఎవరూ సెల్ ఫోన్ లను పరీక్షా కేంద్రాలలోకి వెంట తీసుకురాకూడదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలోకి ఫోన్లు తీసుకు వెళ్ళకుండా నివారించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రాల ప్రధాన ద్వారం వద్ద ముందస్తుగా తనిఖీలు చేయాలన్నారు. ప్రశ్నా పత్రాలు లిక్ జరగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూత వేయిం చాలన్నారు. మార్చి 11వ తేదీన ప్రశ్నాపత్రాలు బాపట్ల కేంద్రానికి చేరతాయని, స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలన్నారు. పరీక్ష కేంద్రాలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు పోలీస్ స్టేషన్ లలో భద్రపరచాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ కి 24 గంటల పాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అంతరాయం లేకుండా ఆర్టీసీ బస్సులు నడపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ యర్రయ్య, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపినా, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపినా కఠిన చర్యలు తప్పవు



రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 12: 36 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె. పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చీరాలలో గల వివిధ స్కూల్ మరియు కళాశాలల వద్ద వాహన తనిఖీలు నిర్వహించి ర్యాష్ గా వాహనాలను నడుపుతున్నవారి పైన మరియు సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారి పైన అపరాధ రుసుము విధించడం జరిగిందని స్థానిక మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ బి. రామ కృష్ణ రెడ్డి తెలిపారు. స్కూల్ మరియు అటువంటి ప్రదేశాల్లో ప్రతి వాహనదారుడు తప్పని సరిగా వాహనాలను నెమ్మది గా నడపాలని లేని యెడల చట్టాన్ని అతిక్రమించినట్లు అవుతుందని, ప్రమాదాలు జరగడానికి ఎక్కువ అవ కాశం ఉంటుందని ఆ యన అన్నారు. కొన్ని స్కూల్ వద్ద స్కూల్ జోన్ బోర్డులు కళాశాలల వద్ద వాహ నాలను అధిక స్పీడ్ తో పాటు ర్యాష్ గా నడుపు తున్నట్టు కంప్లయి ంట్ వస్తున్నా యని, అటు వంటి వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని ఆ యన తెలిపారు. స్కూల్ మరియు కళాశాలల వద్ద విద్యార్థులు ఎక్కువగా రోడ్డు క్రాస్ చేయడానికి అవకాశం ఉంటు ందని లేనట్లు తాము గుర్తిం చామని, అటువంటి ప్రదేశాల్లో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారుల తో మాట్లాడి స్కూల్ జోన్ బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టూ వీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని కోరారు. ఇంకా ఈ తనిఖీలలో అసిస్టెంట్ మోటారు వాహన తనిఖీ అధికారులు పి. అంకమ్మ రావు, బి. కిశోర్ బాబు, కె.రవి నాయక్ మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# వనరుల్లో వాటా నిర్ణయాధికారంలో దళిత గిరిజనులకూ భాగస్వామ్యం



రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 12 : 2025-26 బడ్జెట్ దళిత గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుదల లక్ష్యంగా కేటాయింపులు పెంచాలి అని దళిత గిరిజన బడ్జెట్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా బడ్జెట్ వాచ్ సమావేశం బాపట్ల పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయం నందు జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథి గా అల్లడి దేవకుమార్ హాజరయ్యారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దళిత గిరిజనులకు జనాభా ప్రాతిపదిక నిధుల కేటాయింపులు చేసి వాటిని ఖర్చు చేయవలసినటువంటి అవసరం ఉందని ప్రజా సంఘాలు , ఎన్జీవోలు , రాజకీయ పార్టీలు కృషి చేయాలని అన్నారు , కీలక రంగాలైన విద్య వైద్యం ఉపాధి కల్పనకు ప్రభుత్వాలు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించి నూతన విద్యాసంస్థలను అవసరాలకు తగిన విధంగా నెలకొల్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ కోరకు 12000 సీట్లు అందుబాటులో ఉండగా, సుమారు 30 వేల దరఖాస్తులు ప్రతి సంవత్సరం వచ్చినాయని, అంటే 27,000 మంది విద్యార్థులు గురుకులాల్లో చదువుకునే అవకాశం ప్రతి సంవత్సరం కోల్పోతున్నారని వీరిలో బాలికలు డ్రాప్ అవుట్స్ గా నిలిచిపోతున్నారని, ప్రభుత్వం ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం 20 కొత్త గురుకుల పాఠశాల నిర్మించి వాటికి అవసరమైన బడ్జెట్ ను కేటాయించాలని ఆయన తెలియజేశారు. కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ దళితులు పెద్ద సంఖ్యలో కౌలు రైతులుగా మారారని వారిని గుర్తించి కౌలు రైతుల గుర్తింపు కార్డులు అందజేసి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం చేయాలని ఉన్నారు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరును ఎస్. సి,ఆర్.డి 20-21 నివేదికను పరిశీలిస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు జనవరి మరియు జూలై నెలలో ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు. బహుజన సమాజ్ పార్టీ నాయకులు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ప్రజలకు అనేక గ్రామాలలో స్మశాన స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడే దుస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి బి ఆర్ సి రాష్ట్ర కన్వీనర్ ప్రముఖ న్యాయవాది దగ్గు మల్ల కిరణ్,, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ దేవరపల్లి డేవిడ్ రాజు, బీఎస్పీ నాయకులు జి రాజారావు, జై భీమ్ రావు భారత్ పార్టీ నాయకులు గోవా రమేష్ రంజి, పర్రె కోటయ్య, కె .వినయ్ రాజు, గిరిజన నాయకులు దేవరకొండ రాము, డిబిఆర్ సి ఏరియా కోఆర్డినేటర్లు నూతలపాటి శ్రీ లత , వి.భగవాన్ దాస్ వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రైతుల అవగాహన సదస్సు



రాయల్ జర్నలిజం (కుప్పం) ఫిబ్రవరి 12 : చిత్తూరు జిల్లా కుప్పం మండలం చెక్కునత్తం పంచాయితీ రైతు సేవ కేంద్రంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మణి ఆధ్వర్యంలో రైతుల అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. మణి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అనేక నూతన పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అలాగే రైతులకు గుర్తింపు కార్డు గురించి వివరించారు. ఎల్లప్పుడూ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఫయాజ్ భాష, మాజీ సర్పంచ్ దేవేంద్ర, పార్టీ అధ్యక్షులు మునిరత్నం, తిమ్మప్ప, బీరప్ప, వెంకటాచలం, బాలు, రామప్ప, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున అసంఘటిత రంగ కార్మికులను ..

# ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు చేయాలి




కార్మిక బోర్డు సభ్యత్వంను వేగవంతం చేయాలి...

పట్టణ, గ్రామ ప్రాంతాలలో నిర్మాణాలకు వసూలు చేసిన ఒక శాతం వసూలు వివరాలను తెలియజేయాలి...

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను అత్యంత పగడ్బందీగా అమలు చేయాలి...

బాల కార్మికులను గుర్తిస్తే సంబంధిత యాజమాన్యంపై తీవ్ర చర్యలు ఉంటా ఉంటాయని హెచ్చరిక.: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 12: జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికుల ప్రయోజనాలు కాపాడేందుకు పెద్ద ఎత్తున ఈ-శ్రమ్ పోర్టల్ నందు కార్మికులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ-శ్రమ్ పోర్టల్ లో కార్మికుల నమోదు, కార్మిక బోర్డు సభ్యత్వం నమోదు, భవన నిర్మాణాలపై ఒక శాతం సెస్ వివరాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అంశాలపై గూగుల్ మీట్ ద్వారా కార్మిక శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పథకం ముఖ్య ఉద్దేశ్యము, ప్రయోజనాలను ప్రతి కార్మికుడికి వివరించాలని సూచించారు.అపత్కాల సమయంలో వలస కార్మికులు మరియు అసంఘటిత రంగ కార్మికుల ఇబ్బందులు, కష్టాలను పరిగణలోకి అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశ్యంతో ఈ-శ్రమ్ పోర్టల్ ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 4.5 లక్షల మంది కార్మికులు నమోదు చేసుకున్నారని, మార్చి 31 నాటికి మరో ఐదు లక్షలు కార్మికుల నమోదుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. 16-59 సంవత్సరముల మధ్య వయస్సున్నవారు ఈ పథకములో నమోదుకు అర్హులన్నారు. అసంఘటిత రంగ కార్మికులు, ఈఎస్ఐ %డ% ఈపీఎఫ్ సభ్యత్వం లేనివారు, ఆదాయపు పన్ను పరిధిలోనికి రానివారు అర్హులని తెలిపారు. ఈ%-%శ్రమ్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి రుసుము చెల్లించక్కర్లేదని, ఉచితంగా పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సమీప కామన్ సర్వీస్ సెంటర్లు, పోస్ట్ ఆఫీసులు, గ్రామ వార్డు సచివాలయములలో నమోదు చేసుకోవచ్చన్నారు. వెబ్ సైట్ నందు https://register. eshram.gov.in సొంతంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అన్నారు. ఈ పథకంలో నమోదుకు ఆధార్ కార్డు నకలు, బ్యాంకు ఎకౌంట్ నెంబరు, ఆధార్ కార్డ్ కు లింక్ అయిన సెల్ ఫోన్ నెంబరు అందచేయాల్సి వుందన్నారు.ఈ-శ్రమ్ నందు నమోదు కాబడిన అసంఘటి రంగ కార్మికులకు ప్రమాదవశాత్తు మరణం లేదా ప్రమాదవశాత్తు అంగవైకల్యం సంభవించినచో ప్రభుత్వం వారిచే పరిహారం అందజేయ బడుతుందన్నారు. నమోదు అయిన కార్మికులకు ఉచిత 12 అంకెలు గల యూఏఎన్ గుర్తింపు కార్డు జారీచేయడం జరుగుతుం దన్నారు. వృత్తి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశములు పొందవచ్చునన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల పనివారు, చిన్న సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, ఉద్యానవనాల పనివారు, నర్సరీలు, పాడి పరిశ్రమ, ఉమ్మడి వ్యవసాయదారులు, మత్స్యకారులు, భవన మరియు దాని అనుబంధ రంగాలలో పనిచేసేవారు, తాపీ, తవ్వకం, రాళ్ళు కొట్టేపని, సెంట్రింగ్, రాడ్ బెండింగ్, ప్లంబింగ్, శానిటరీ, పెయింటర్, టైల్స్, ఎలక్ట్రిషియన్, వెల్డింగ్, ఇటుక సున్నం, బట్టీలు, రిగ్గర్లు, కాంక్రీట్ మిక్సర్, బావులు తవ్వడం/పూడిక తదితరులు, అప్పారెల్-టైలరింగ్, ఎంబ్రాయిడరీ, డ్రెస్ మేకర్స్, ఆటో మొబైల్ %డ% రవాణా రంగం- డ్రైవర్లు, హెల్పర్లు, చేతి వృత్తుల పనివారు, చేనేత, కమ్మరి, స్వర్ణకారులు, కుమ్మరి, క్షవరవృత్తి, బ్యూటీ పార్లరలో పనిచేసేవారు, చర్మకారులు, రజకులు, స్వయం ఉపాధి- వీధి వ్యాపారులు, తోపుడు బండి వ్యాపారస్తులు, ఇంటి వద్ద వస్తువులు తయారీ, చిరువ్యాపారులు, కల్లుగీత, కళాకారులు, రిక్షా కార్మికులు, బీడీ కార్మికులు, చెత్త ఏరేవారు, సేవా రంగం పనివారు - ఇళ్లల్లో పనిచేసే పాచి పనివారు, కొరియర్ బాయ్స్, ఇంటి వద్ద రోగులకు సేవలు అందించేవారు, కమీషన్ మీద వస్తువులు సరఫరా చేసేవారు నమోదుకు అర్హులు అన్నారు. అలాగేఎన్ఆర్ఈజీఎస్ వర్కర్లు, ఆసొంతంగాశా వర్కర్లు, ఎస్ హెచ్ జి స్వయం సహాయ సంఘాలు, అంగన్వాడీలు, మిడ్ డే మీల్ వర్కర్లు, విద్యా వాలంటీర్లు, గ్రామ/వార్డు వాలంటీర్లు, హమాలీలు-లోడింగ్, అన్లోడింగ్, దుకాణాలు, సంస్థలలో పనిచేసేవారు, ఆహార పరిశ్రమ-బేకరి పాలు ఉత్పత్తులు, ఫాస్ట్ ఫుడ్ తయారీదారులు, వలసన కార్మికులు కూడా నమోదుకు అర్హులేనన్నారు.ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.2 లక్షలు, పూర్తిగా రెండు కళ్ళు చూపు కోల్పోయిన లేదా పూర్తిగా రెండు కాళ్ళు కాని రెండు చేతులు కాని కోల్పోయిన లేదా ఒక చెయ్యి, ఒక కాలు పూర్తిగా కోల్పోయిన లేదా ఒక కంటి చూపుతో పాటు, ఒక కాలు గాని, ఒక చెయ్యి గాని కోల్పోయినట్లయితే రూ.2 లక్షలు, ఒక కంటి చూపు పూర్తిగా కోల్పోయిన లేదా ఏదో ఒక చెయ్యి గాని, కాలు గాని పూర్తిగా కోల్పోయినట్లయితే రూ. ఒక లక్ష పరిహారంను ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు చేసుకున్న కార్మికులకు మాత్రమే అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్మికుల సంక్షేమం కొరకు వినియోగించేందుకు భవన నిర్మాణదారుల నుండి వసూలు చేసిన ఒక శాతం సెస్ వివరాలను అందజేయాలని సంబంధిత మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నందు అర్హులైన ప్రతి ఒక్క కార్మికుడు తప్పక నమోదు చేసుకోవాలన్నారు. దీనికి ఐదు సంవత్సరాల కాలంకు రూ.110/- లు రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఐదు సంవత్సరాల అనంతరం రెన్యువల్ కు రూ.60/- లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. చంద్రన్న బీమా పథకం కింద ప్రమాదవశాత్తు మరణానికి రూ.5 లక్షలు, సాధారణ మరణానికి రూ.60 వేలు, మట్టి ఖర్చులకు రూ.20 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రసూతి సహాయం, హాస్పిటల్ సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పగడ్బందీగా కృషి చేయాలి...:** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. జనవరి 10 నుండి మార్చి 31 వరకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. 12 శాఖల ఆధ్వర్యంలో కమిటీని నియమించడం జరిగిందని, ప్రణాళికాబద్ధంగా అన్ని ప్రదేశాల్లో దాడులను ముమ్మరం చేసి, పట్టుబడితే నిబంధనల మేరకు ఫైన్, శిక్షలను తప్పక అమలు చేయాలన్నారు. మండలాల్లో బాల కార్మికులు పట్టుబడితే సంబంధిత మండల అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మికశాఖ అధికారి డా.ఆకన లక్ష్మి, డిఆర్డిఏ పిడి యం.యస్. యస్.వేణుగోపాల్, డియల్డివో వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్ అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ, గృహ నిర్మాణ శాఖ పిడి వై.హరి హరినాథ్, ఐసిడియస్ అధికారి బి.సుజాత రాణి, జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.భానూనాయక్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి బి.రాజు, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, సియస్ సి జిల్లా కో-ఆర్డినేటరు ఇ.హేమశేఖర్, ఏపిడి టి.మురళీకృష్ణ, నీటిపారుదల శాఖ డిఇ సి.హెచ్. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సజావుగా జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలి




కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 12: మార్చి 17 నుంచి ఏప్రిల్ 01 వరకు జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సజావుగా జరిగేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో రెగ్యులర్ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలతో పాటు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదోవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై డీఆర్వో జె.వెంకటరావు..రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, జిల్లా పరిషత్, పోలీస్, ట్రెజరీ, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, ఆర్‌టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి17 నుంచి ఏప్రిల్ 01వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాల్లో 28,963 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలు స్టోరేజ్ నిమిత్తం 25 పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మార్చి 17 నుంచి 28 వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించే పదోతరగతి (ఓపెన్ ఎస్ఎస్సీ) పరీక్షలు, మార్చి 03 నుంచి 15 వరకు ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని డీఆర్వో తెలిపారు. ఈ పరీక్షలలు అన్ని జిల్లాలో సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమని చర్యలు చేపట్టాలన్నారు. రెగ్యులర్ పదో తరగతి పరీక్షలతో పాటు ఓపెన్ ఎస్ఎస్-సీ, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం పూట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓపెన్ ఎస్ఎస్ఎసీ, ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో 8873 మంది విద్యార్థులకు 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసేమన్నారు. స్టోరేజ్ కేంద్రాల నుంచి పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుంచి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్ కు పంపేవరకు ప్రతి విషయంలోనూ వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్ష అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఏపీఎస్ఆర్‌టీసీ సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ శాఖల అధికారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ జేఎన్.వీ.భాస్కర రావు, జిల్లా విద్యాశాఖాధికారి పీ.రమేష్, డిప్యూటీ జెడ్పీ సీఈవో రామ్మోహన్, డీటీసీ కె.శ్రీధర్‌బీ పోస్టల్ పీఆర్ఐపీ కె.ప్రసాద్ రావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి.రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ ఎం.వెంకటరావు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి పి.సాయివెంకట రమణ, ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# కోళ్ల ఫారం పరిశీలించిన తహాశీల్దార్

తణుకు:రాయల్ జర్నలిజంఫిబ్రవరి 12: బర్డ్ ఫ్లూ ప్రభావంతో తణుకు మండలం వేల్పూర్ గ్రామంలోని కోళ్లఫారాన్ని తణుకు తహాశీల్దార్ అశోక్ వర్మ బుధవారం పరిశీలించారు. మండల పశువైద్యాధికారి కరణం శంకరంతో కలిసి రెడ్ జోన్ ప్రకటించిన ప్రాంతాల్లో తీసుకున్న చర్యలపై పర్యవేక్షించారు. మొత్తం ఐదు కోళ్ల ఫారాలను మూడు నెలలపాటు సీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం బతికి ఉన్న కోళ్లను చంపేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



...పశ్చిమ గోదావరి తూర్పుగోదావరి జిల్లాల కూటమి ఉమ్మడి గ్రాడ్యుయేట్ ఎంఎల్సిఅభ్యర్థి పేరాభత్తుల రాజశేఖర్ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర పిఎసి చైర్మన్,భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు),ఎపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు తో కలిపి భీమవరం పట్టణ 4,5 వార్డులో కూటమి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించ వలసినదిగా గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరడం జరిగింది

## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం(రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 12: జెఈఈ మెయిన్స్ -2025 పరిక్ష ఫలితాల్లో భీమవరం నారాయణ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబ రచడం ఉభయ గోదావరి జిల్లాలకే గర్వకారణమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయు లు (అంజి బాబు) అన్నారు. నారాయణ కళాశాల విద్యార్థులు ఏ ప్రశాంత్ కుమార్ 99.3 పర్సంటైల్, ఎల్ అభినవ్ 99.3 పర్సంటైల్ సాధించారని సంస్థ డీన్ దుర్గారావు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే క్యాం ప్ కార్యాలయంలో ప్రతిభ చాటిన విద్యా ర్థుల ను తల్లిదండ్రులను అధ్యాపకు లను ఎమ్మెల్యే అంజి బాబు అభినం దించారు. కళా శాల కొర్ డీన్ చంద్రశేఖర్, డిజిఎం రమేష్, ఎజిఎం రాజు, ప్రిన్సిపాల్ ఏ రమేష్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాప కులు పాల్గొన్నారు.



## శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి "సంతాన లక్ష్మి "అలంకరణలో అమ్మవారు



ఏలూరు జిల్లా, రాయల్ జర్నలిజం విలేకరి. దెందులూరు మండలం గాలాయగూడెంలో కోరిన కోర్కెలు నెరవేర్చే కల్పవల్లిగా పేరుగాంచిన శ్రీ శ్రీ శ్రీ అచ్చమ్మ పేరంటాలతల్లి 68 వ వార్షికోత్సవం లో భాగంగా 9వ రోజు సంతాన లక్ష్మి అలంకరణలో అనేక రకాల పూలతో అలంకరించారు. అలాగే ఈరోజు భారీ నిప్పుల గుండం కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటల నుండి జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు ఈ సందర్భంగా విచ్చేయుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తుంది అలాగే పోలీసు వారు భక్తులను తగు సలహాలు ఇస్తున్నారు

# అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు:ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు, (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 11 : ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అధికార, అనధికార ప్రముఖులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హంగూ, ఆర్భాటాలకు దూరంగా ఉండే తనపై కొండంత ప్రేమను చూపిస్తూ తన పుట్టినరోజు వేడుకల్ని పండుగ వాతావరణంలో నిర్వహించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా తన శ్రేయస్సును కాంక్షిస్తూ పరబ్రహ్మ స్వరూపమైన అన్నదాన కార్యక్రమాలను పలు వృద్ధాశ్రమాలతో పాటు పలుచోట్ల విస్తృతంగా నిర్వహించడం తనకెంతో ఆత్మసంతృప్తిని కలిగించిందని బడేటి చంటి పేర్కొన్నారు. ఈ విధమైన సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతిఒక్కరికీ ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి అభిమానం చూపే నాయకులు, కార్యకర్తలు ఉన్న పార్టీలో తాను ఉండడం తన అదృష్టమని అన్నారు. ఇదే ఉత్సాహంతో మరింత బలాన్ని పుంజుకొని ప్రజాసేవకు పునరంకితం అవుతానని ఎమ్మెల్యే చంటి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఏపీలో రైతులకు శుభవార్త.. ఒక్కొక్కరికి రూ.20వేలు, అన్నదాత సుఖీభవ పథకంపై చంద్రబాబు కీలక ప్రకటన

అమరావతి :ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమి సూపర్ సిక్స్ పేరుతో హామీలను ప్రకటించింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో హామీని నెరవేరుస్తున్నారు.. ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు పెంపు హామీలను అమలు చేశారు. తాజాగా మరో మూడు పథకాల అమలుపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా, తల్లికి వందనం పథకాల అమలుపై కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు అన్నదాత సుఖీభవ పథకంపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేవారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి క్లారిటీ ఇచ్చారు. అన్నదాత సుఖీభవ పథకం కింద.. కేంద్రం పీఎం కిసాన్ పథకంలో ఇచ్చే రూ.6వేలు కలిపి ఏడాదికి రూ.20 వేలను పెట్టుబడి సాయంగా అందిస్తామని తెలిపారు. ప్రతి ఏటా మూడు విడతల్లో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు డబ్బుల్ని అందిస్తామన్నారు.ఈ మేరకు ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు. ఏపీ ఎన్నికల సమయంలో కూటమి అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలు అందిస్తామని తెలిపింది.. ఈ హామీని అమలు చేయనున్నారు. అలాగే ఏప్రిల్‌లో మత్స్యకారులకు వేట నిషేధ కాలానికి సంబంధించిన రూ.20 వేల భృతి చెల్లించడంతో పాటుగా యాదవ, కురబలకు గొర్రెలు, మేకలు పంపిణీ చేస్తామని ప్రకటించారు.రాష్ట్రంలో సూక్ష్మసేద్యం ప్రాజెక్టు అమలుకు సంబంధించి వయబిలిటీ గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్)విధానంలో అమలు చేయాలని సూచించారు చంద్రబాబు. 'ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో దాదాపు 50వేల ఎకరాల్లో సూక్ష్మసేద్యం అమలుతోపాటు పదేళ్లపాటు నిర్వహించేందుకు సంస్థలను ఎంపిక చేసి అప్పగించాలి. ఈ మేరకు కేంద్రం నుంచి కూడా నిధులు వస్తాయని వెంటనే ప్రణాళికలు రూపొందించాలి' అన్నారు. మిరప రైతులకు క్వింటాల్‌బుకు రూ.12వేల నుంచి 14 వేల వరకు ధర నడుస్తోంది.అయినా తగిన ధర లభించడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. అయితే మిర్చి లోడింగ్‌కు సంబంధించి అంశమని.. ధర విషయం కాదని వ్యవసాయశాఖమంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రైతులకు తప్పుడు సమాచారం వెళ్లకుండా చూడాలన్నారు చంద్రబాబు.'కేంద్రం రైతుల వివరాల నమోదు చేసే రైతు రిజిస్ట్రీ ప్రాజెక్టును ప్రారంభించింది.. దీన్ని త్వరితగతిన పూర్తి చేస్తే రాష్ట్రానికి రూ.600 కోట్లు వస్తాయి' అని అధికారులు వివరించారు. 'కేంద్ర రిజిస్ట్రీలో రైతు పేరు, ఐడీ క్రియేట్ చేస్తే ఆధార్ తరహాలోనే ఐడీ వస్తుంది. ఇప్పటికే నమోదు ప్రక్రియ ప్రారంభించాము.. పశువులకు సంబంధించి గోఆధార్ ప్రాజెక్టు అమలు చేస్తున్నాము.పశువుల ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి సమాచారం సేకరిస్తున్నాము' అన్నారు. ఇది ఎంత సమయం పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు.

## హత్యకు గురైన తహసీల్దార్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం.. మాట నిలబెట్టుకున్నారు



విశాఖపట్నం: గతేడాది విశాఖపట్నంలో దారుణ హత్యకు గురైన తహసీల్దార్ రమణయ్య భార్య అనూషను డిప్యూటీ తహసీల్దార్‌గా నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రమణయ్య భార్య అనూషకు కారుణ్య నియామకంలో భాగంగా డిప్యూటీ తహసీల్దార్‌గా ఉద్యోగం ఇచ్చారు. గత ఏడాది ఫిబ్రవరి 2వ తేదీ రమణయ్య హత్యకు గురయ్యారు. రమణయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని, ఆయన కుటుంబానికి అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకున్నారు.విశాఖపట్నంలో ఏడాది క్రితం హత్యకు గురైన తహసీల్దార్ సనపల రమణయ్య భార్యకు ప్రభుత్వ ఉద్యోగం దక్కింది. రమణయ్య భార్య పాలాకి అనూషకు.. కారుణ్య నియామకం కింద డిప్యూటీ తహసీల్దార్ (ప్రొబేషన రీగా)గా ఉద్యోగం కల్పించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తనకు కారుణ్య నియామకం వచ్చేందుకు సాయం అందించిన మంత్రి అచ్చెన్నాయుడుకు, ప్రభుత్వానికి డిప్యూటీ తహసీల్దార్ అనూష ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలకు మూడు నెలల ముందు రమణయ్య హత్య జరగ్గా.. అప్పటి ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా ఉన్న అచ్చెన్నాయుడు తహసీల్దార్ రమణయ్య కుటుంబాన్ని పరామర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకున్నారు. 'విశాఖపట్నంకు చెందిన తహసీల్దార్ రమణ య్య గారు గత ఏడాది ఫిబ్రవరి 2 వ తేదీ హత్యకు గురయ్యారు. రమణయ్య మృతి నేపథ్యంలో రమణయ్య భార్య అనూష గారికి న్యాయం చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చాము. ఇచ్చిన మాట ప్రకారం ఆ కుటుంబానికి న్యాయం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాము. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అనూష గారికి కారుణ్య నియామకంలో భాగంగా డిప్యూటీ తహసీల్దార్ గా నియామక పత్రాన్ని అందించాము. తనను ఆదుకుని, న్యాయం చేసిన ప్రభుత్వానికి అనూష గారు కృతజ్ఞతలు తెలిపారు'అంటూ అచ్చెన్నాయుడు ట్వీట్ చేశారు.గతేడాది జనవరి 30న చినగదిలి రూరల్ మండలం తహసీల్దార్‌గా ఉన్న రమణయ్యను విజయనగరం జిల్లా బొండపల్లికి బదిలీ చేశారు. 2024 ఫిబ్రవరి 2న అక్కడ విధుల్లో చేరి సాయంత్రం విశాఖపట్నం లోని కొమ్మాదిలోని ఇంటికి రాగా.. రాత్రి 9 గంటల సమయం లో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి తహసీల్దార్‌ను కలిసేందుకు వచ్చారు. ఇద్దరు ముందు మాట్లాడుకోగా.. కొద్దిసేపటికి సుబ్రహ్మణ్యం ఇనుప రాడ్ తీసి తహసీల్దార్ తలపై కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి.. ఆయన్ను ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ చనిపోయారు. ఈ ఘటన అప్పటల్లో సంచలనంగా మారింది. తహసీల్దార్ రమణయ్య విధుల్లో ఉండగానే చనిపోవడం, ఆర్థిక ఇబ్బందులు వెంటాడటంతో భార్య అనూష తనకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

## రెప్పపాటు కరెంట్ పోయినా ఈ నెంబర్‌కు కాల్ చేయండి: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: రానున్న రోజుల్లో డిమాండ్ ఎంతగా పెరిగిన రెప్పపాటు అంతరాయం లేకుండా అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఎలాంటి సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్నారు. వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తినా వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. విద్యుత్ అధికారులు వెంటనే సమస్యకు పరిష్కారం చూపుతారని తెలిపారు.ఎండలు ముదురుతుండటంతో తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరిగింది. ఫిబ్రవరి తొలి వారం నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో విద్యుత్తు డిమాండ్ పైపైకి వెళుతోంది. ఎలాంటి కోతలు పెట్టకుండా 24 గంటలు కరెంటు సరఫరా చేస్తున్నా.. పలు ప్రాంతాల్లో ట్రిప్పింగ్‌లు మాత్రం వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నాయి. వేసవి మొదలుకాగానే ప్రతి ప్రాంతంలో రోజులో ఒకటి రెండుసార్లు కరెంట్ పోతోందని వినియోగదారులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు అంతరాయం రానివ్వొద్దని సూచించారు.కరెంటు సరఫరా, లేదా ఇతరత్రా విద్యుత్ సమస్యలు వస్తే 1912 నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని వినియోగదారులకు సూచించారు. కరెంట్ సమస్యలపై ఈ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే.. వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ రాష్ట్రంలోని ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ ఫోన్లకు మెసేజ్ రూపంలో పంపాలని విద్యుత్ సంస్థల అధికారులను డిప్యూటీ సీఎం భట్టి ఆదేశించారు. ఎండాకాలంలో విద్యుత్ సరఫరా ప్రణాళికపై సెక్రటేరియట్‌లో మంగళవారం ( ఫిబ్రవరి 11) భట్టి సమీక్ష సమావేశం నిర్వహించారు. వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసేలా.. కరెంటు సరఫరాలో ఎక్కడా అంతరాయం రానివ్వొద్దన్నారు. వినియోగదారులకు ఎదురయ్యే కరెంట్ సమస్యలపై ఫిర్యాదు చేయడానికి డయల్ 1912 వ్యవస్థ ఉందనే విషయాన్ని వారికి తెలిసేలా చేయాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ గురించి అందరికీ తెలిసేలా ప్రతి కరెంటు బిల్లుపైన సమాచారం ప్రింట్ చేయాలన్నారు. ఈ నంబరుకు వచ్చే కంప్లైంట్స్.. ఆ తర్వాత వాటిని పరిష్కరించే వ్యవస్థను పటిష్ఠం చేయాలన్నారు.

## తిరుమల శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్.. ఇకపై వాట్సాప్‌లోనే ఈజీగా, కీలక నిర్ణయం




అమరావతి : టీటీడీ సేవలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వాట్సాప్ గవర్నెన్స్‌లోకి తిరుమల తిరుపతి దేవస్థానం సేవల్ని త్వరలోనే తీసుకొస్తామన్నారు. అలాగే కేంద్రంతో సంప్రదించి రైల్వే టికెట్లు కూడా వాట్సాప్ గవర్నెన్స్‌లోకి అందుబాటులోకి తెస్తామన్నారు. సినిమా టికెట్లు అందించే సదుపాయాన్ని కూడా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే సేకరించాలని చంద్రబాబు కీలక సూచనలు చేశారు.తిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీపికబురు అందించారు. రాబోయే రోజుల్లో టీటీడీ సేవల్ని వాట్సాప్ గవర్నెన్స్‌లోకి తీసుకొస్తామన్నారు. తిరుమల ఆలయంతో పాటుగా విజయవాడ శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం, శ్రీశైలం మల్లన్న ఆలయంలోనూ వాట్సాప్ సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు ఆలయ ఈవోలు తెలిపారు. కేంద్రంతో మాట్లాడి రైలు టికెట్లు వాట్సాప్ గవర్నెన్స్‌లోకి తీసుకొస్తామంటున్నారు. సినిమా టికెట్లు బుక్ చేసుకోవడంతో పాటుగా ఆర్టీసీ బస్సుల జీపీఎస్ ట్రాకింగ్ వాట్సప్‌లోనే చూసుకునే సదుపాయం కల్పించాలని అధికారులకు సూచించారు. వాట్సాప్‌లో మెసేజ్ చేయలేని వారి కోసం వాయిస్ సర్వీస్ అందుబాటులోకి తెస్తామన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని వాట్సాస్ సేవల్ని అందుబాటులోకి తెస్తామన్నార చంద్రబాబు. ప్రజలెవ్వరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగకుండా సేవలన్నీ వాట్సాప్‌లోనే అందుబాటులో ఉంచుతామన్నారు. జనవరి 30న ప్రారంభించిన వాట్సాప్ సేవల ద్వారా వారంలో 2.64 లక్షల లావాదేవీలు జరిగాయని.. వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో సంతృప్తిగా ఉన్నారో లేదో అధ్యయనం చేయాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ సత్ఫలితాలు ఇస్తున్నాయని.. ఇప్పుడు అందుబాటులో ఉన్న 161 సేవలకు తోడు.. మరో 45 రోజుల్లో 161 సేవలు అందబాటులోకి తీసుకురావాలని చంద్రబాబు ఆదేశించారు. రాబోయే ఆరు నెలల్లో ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి తేవాలన్నారు.రాష్ట్రంలో ఆలయలకు సంబంధించిన సేవల్ని వాట్సాప్ గవర్నెన్స్‌లో ప్రజలు ఎక్కువగా కోరుకుంటున్నారన్నారు మంత్రి నారా లోకేష్. టీటీడీ సేవల్ని ఇందులో తీసుకురావాలనే రిక్వెస్ట్‌లు వస్తున్నాయని.. రాబోయే రోజుల్లో రేషన్ కార్డు డిజిటల్ ప్రింట్‌ను కూడా ఒరిజినల్ కార్డుగా పరిగణిస్తారన్నారు. ఇకపై ప్రభుత్వంశాఖలకు సంబంధించి డాక్యుమెంట్లు, సర్టిఫికేట్‌లు వాట్సాప్‌లో జారీ చేస్తామన్నారు. డిజిటల్ రేషన్ కార్డులను త్వరలోనే క్యూఆర్ కోడ్‌తో జారీ చేస్తామన్నారు. అలాగే వాట్సాప్ గవర్నెన్స్‌కు సంబంధించి శాఖలన్నీ తమ డేటాను ఆర్టీజీఎస్ డేటాలేక్‌కు అనుసంధానం చేయాలని సూచించారు.. ఇది తప్పనిసరి అన్నారు.మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్‌ను మరింత విస్తరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అన్ని శాఖలూ భవిష్యత్తులో ప్రజలతో సంబంధమున్న ప్రతి విషయాన్నీ వాట్సప్ ద్వారా అందించాలని అధికారులను ఆదేశించారన్నారు. అలాగే వివిధ అంశాలపై ప్రజల అభిప్రాయాన్ని వాట్సాప్ ద్వారా తెలుసుకునే విధానం రావాలని సీఎం స్పష్టం చేశారన్నారు.

## ఏపీలో విచిత్రమైన సన్నివేశం.. మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారు

అమరావతి : ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపుతామని చెప్పింది.. బెల్ట్ షాపులు ఉండటానికి వీల్లేదని చెప్పింది. కానీ ఏలూరు జిల్లాలో మాత్రం కొందరు రెచ్చిపోతున్నారు.. ఏకంగా మద్యాన్ని హెూం డెలివరీ చేస్తున్నారు. సోషల్ మీడియాలో వీడియో బాగా వైరల్ కావడంతో ఎక్సైజ్ అధికారులు రంగంలోకి దిగి ఆ వ్యాన్‌ను పట్టుకున్నారు.. ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఎక్సైజ్ అధికారులు.ఏపీలో విచిత్రమైన సన్నివేశం కనిపించింది.. ఏకంగా మద్యాన్ని తీసుకొ చ్చి డోర్ డెలివరీ చేస్తున్నారు. ఓ వ్యానులో వచ్చి ఇంటింటికీ మద్యం విక్రయిస్తున్నారు. పక్కాగా సమాచారం అందుకున్న ఎక్సైజ్ అధికారులు ఈ ముఠా ఆట కట్టించారు. ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలో ఓ వ్యానులో మద్యం సీసాలు తీసుకెళ్లి ఊరిలో ఇంటింటికి వెళ్లి విక్రయిస్తున్నారు. ఇలా వ్యానులో మద్యం అమ్ముతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ విషయం ఆ నోటా, ఈ నోటా ఎక్సైజ్ అధికారులకు సమాచారం వెళ్లింది.వెంటనే రంగంలోకి దిగిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు, జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సిబ్బంది మద్యం బాటిళ్లు తీసుకెళ్లిన వాహన నంబరు ఆధారంగా నిందితులను గుర్తించారు. ఆ తర్వాత దర్యాప్తు చేపట్టి.. మద్యంతో సంబంధం ఉన్న రెండు విక్రయ కేంద్రాలపై దాడులు చేశారు. ఓ వాహనాన్ని, 22 మద్యం సీసాలను సీజ్ చేశారు. మద్యం సరఫరా చేస్తున్న షాపు నిర్వాహకుడు, మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేసి.. చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.కుక్కునూరు మండలంలోని బయ్యనగూడేనికి చెందిన వ్యక్తి ఇలా వ్యానులో మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నట్లు చెబుతున్నారు. జంగారెడ్డిగూడెం ప్రాంత మద్యం సిండికేట్ తరఫున రోజూ వాహనంలో మద్యం తీసుకెళ్లి చుట్టుపక్కల ఊళ్లలో అమ్ముతున్నట్లు గుర్తించారు. వీరు ఈ ఊళ్లలో మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఏకంగా మద్యాన్ని హెూం డెలివరీ చేయడం చర్చనియాంశమైంది.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చింది.. లాటరీ పద్ధతిలో షాపులు కేటాయించిన సంగతి తెలిసిందే. అలాగే బెల్ట్ షాపులు పెడితే ఊరుకునేది లేదని ప్రభుత్వం వార్నింగ్ ఇచ్చింది. బెల్ట్ షాపులకు మద్యం అమ్మితే షాపులకు జరిమానాతో పాటుగా లైసెన్స్ రద్దు చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. అయినా సరే కొందరు రెచ్చిపోతున్నారు.. బెల్ట్‌షాపులకు తెరతీసి బాటిల్స్ అమ్మేస్తున్నారు.. అయితే ఏలూరు జిల్లాలో విచిత్రంగా డోర్ డెలివరీ కూడా చేస్తున్నారు.



## ఏపీలో రైతులకు సూపర్ న్యూస్.. ఏప్రిల్‌కు పక్కా ఉచితంగానే.. కీలక ప్రకటన

అమరావతి : ఏపీ రైతులకు సంబంధించి ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న పాస్‌బుక్‌ల స్థానంలో కొత్త పాస్‌బుక్‌లను అందజేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఏప్రిల్ 1 నుంచి కొత్త పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అలాగే మార్చి నాటకి సర్వే రాళ్లపై జగన్ ఫోటోలను తొలగిస్తామని కూడా మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది.. కొత్త పాసు పుస్తకాలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉన్న కొత్త పాసుపుస్తకాలను ఏప్రిల్ 1 నుంచి రైతులకు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అమరావతిలోని సచివాల యంలో జరిగి.. వివిధ శాఖల కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. గత ప్రభుత్వ హయాంలో 8,680 గ్రామాల్లో రీసర్వే చేసి.. రైతులకు జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పేరిట ఇచ్చిన పాసుపుస్తకాలను వెనక్కు తీసుకుంటామన్నారు. ఈ పాత పాస్‌బుక్‌ల స్థానంలో కొత్తగా ముద్రించిన పుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పాసుపుస్తకాలపై జగన్



బొమ్మలు ఉండటంతో వాటిని రైతులు తిరస్కరిస్తున్నారని మంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా సర్వేరాళ్లపై జగన్ బొమ్మలు, పేర్లు తొలగింపు మార్చి నాటికి పూర్తి చేస్తామన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్. ఈ నెలాఖరు నాటికి రెవెన్యూ సదస్సులు, రీసర్వే గ్రామాల్లో జరిగిన సభల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరిస్తామన్నారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లతో భూముల అక్రమాల నిగ్గు తేల్చేందుకు త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని.. ఇప్పటికే సీసీఎల్ఏ మార్గదర్శకాలు ఇచ్చారని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా తెలిపారు. ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టం కేంద్రం పరిశీలనలో ఉందని సిసోడియా చెప్పగా.. అక్కడ ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని చంద్ర బాబు అధికారుల్ని ఆదేశించారు. మరోవైపు రాష్ట్రానికి కుంకీ ఏనుగుల్ని తీసుకొచ్చే అంశంపైనా చంద్రబాబు సమీక్ష చేశారు. చిత్తూరు, పార్వతీపురం మన్యం వంటి జిల్లాల్లో ఏనుగులు ఇళు, పంట పొలాలపై దాడికి తెగబడుతున్నాయని.. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని త్వరగా తీసుకొచ్చి దాడులు చేసే ఏనుగుల్ని అడ్డుకునేలా చర్యలు తీసుకోవా లని చంద్రబాబు అధికారులకు సూచించారు. కుంకీ ఏనుగులు వస్తే వాటిని నియంత్రించేందుకు 15మంది కర్ణాటకలో శిక్షణ పొందుతున్నారని.. కుంకీ ఏనుగుల్ని త్వరలోనే రాష్ట్రానికి తీసుకొచ్చే లా చర్యలు తీసుకుంటాము అన్నారు. అటవీ సంపదను రక్షిం చాలని.. పచ్చదనాన్ని పెంచాలన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

# ఏపీలో ఈ పంచాయతీలకు కేంద్రం బంపర్ ఆఫర్..!

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో పలు పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం కల్పిస్తున్న కేంద్రం.. అలాగే కొత్త పథకాలకు కూడా సహకరిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాఖకు సంబంధించిన ఓ కీలక పథకానికి ఏపీని కేంద్రం ఎంపిక చేసింది. దీంతో రాష్ట్రంలోని పలు పంచాయతీలకు మేలు జరగబోతోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ కీలక ప్రకటన చేసింది.రాష్ట్రంలో ప్రస్తుతం గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ తాను బాధ్యతలు చేపట్టగానే పంచాయతీల బలోపేతంపై దృష్టిసారించారు. గతంలో ఐదేళ్ల పాటు నిధుల్లేకుండా అల్లాడిన పంచాయతీలకు రెగ్యులర్ గా కేంద్రం ద్వారా తీసుకుని మరీ నిధులు ఇస్తున్నారు. ఇదే క్రమంలో పంచాయతీల బలోపేతానికి మరో కేంద్ర ప్రభుత్వ పథకంలో వాటిని భాగస్వామిని చేశారు. దీంతో ఆయా పంచాయతీల్లో సమగ్రాభివృద్ధి జరగబోతోంది.కేంద్ర ప్రభుత్వం పంచాయతీల్లో సమగ్రాభివృద్ధి కోసం వికసిత్ పంచాయత్ కర్మయోగీ పథకాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. ప్రస్తుతం బీజేపీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్, అస్సాం, ఒడిశాల్లో మాత్రమే అమలవుతున్న ఈ పథకాన్ని పవన్ చొరవతో ఇప్పుడు ఏపీకి సైతం విస్తరించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమం




కింద రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న 15 పంచాయతీల్ని ఎంపిక చేశారు.దీంతో ఈ పంచాయతీల్లో అధికార వికేంద్రీకరణ, అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఏఐ వాడకం వంటి చర్యలు తీసుకుంటారు.ఇలా ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన 15 పంచాయతీల్లో పాడేరు మండలంలోని కిండంగి, మినుములూరు, గుతులపుట్టు, డోకులూరు, కడెలి, డి.గొందూరు, వంజంగి, హుకుంపేట మండలంలోని మట్టం, తీగవలస, తాడిగిరి, కొట్నపల్లి, మెట్టుజోరు, జీకే మందా, తాడిపుట్టు ఉన్నాయి. అలాగే జీ మాడుగుల మండలంలోని బోయితిలి కూడా ఉంది. వీటిని వికసిత్ పంచాయత్ పథకం కింద మోడల్ పంచాయతీలుగా అభివృద్ధి చేస్తారు.

# విశాఖపట్నం వందేభారత్ రైలు.. ఇకపై ఏపీలో ఆ రైల్వే స్టేషన్‌లో కూడా ఆగుతుంది, కొత్తగా స్టాప్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ మీదుగా పలు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. పలు రైళ్లకు ప్రజల నుంచి మంచి ఆదరణ వచ్చింది.. ఈ క్రమంలో మరికొన్ని రైళ్లను నడపాలని నిర్ణయిం చారు. తాజాగా మరో వందేభారత్ రైలుకు మరో స్టేషన్‌లో ఆపాలని నిర్ణయం తీసుకున్నారు. ఇకపై సికింద్రాబాద్-విశాఖపట్నం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఏలూరులో కూడా ఆగనుంది. నిమిషం పాటూ అక్కడ ఆగనుంది.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో రైలు ప్రయాణికులకు ముఖ్యమైన గమనిక.. రాష్ట్రంలో మరో రైల్వే స్టేషన్‌లో వందేభారత్ రైలు ఆగుతుంది. ఈ మేరకు రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల విజ్ఞప్తితో సికింద్రాబాద్- విశాఖపట్నం- సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ ఎక్స్ ప్రెస్ (20708/ు20707) రైలుకు మరో స్టాపేజ్ ఇచ్చారు. ఈ వందేభారత్ రైలును ఏలూరు స్టేషన్‌లో ఆగుతుంది.. ఈ రైలు ఒక నిమిషం పాటు ఆపుతారు. ఈ నెల (ఫిబ్రవరి) 25 నుంచి 6 నెలల పాటు ఈ రైలును ఏలూరు స్టేషన్‌లో ఆగుతుంది. ఆగస్టు నెల వరకు వందేభారత్ రైలును ఆపుతారు.. వందే భారత్ రైలును ఏలూరులో ఆపేలా నిర్ణయం తీసుకోవడంపై ఏలూరు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.తెలుగు రాష్ట్రాల మీదుగా వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య రెండు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఈ రెండు రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభించింది.. ఇటీవల వందేభారత్ రైళ్లకు అదనపు బోగీలను కూడా ఏర్పాటు చేశారు. కాచిగూడ- బెంగళూరు, సికింద్రాబాద్-తిరుపతి, విజయవాడ-చెన్నై, విశాఖపట్నం-దుర్గ్ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. వీటితో పాటుగా ఏపీ మీదుగా మరికొన్ని వందేభారత్ రైళ్లు నడపాలని డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. అయితే విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు విజయవాడ-రాజమహేంద్రవరం మధ్యలో ఒక్క స్టాప్ కూడా లేకుండా పోయిందని ప్రయాణికులు అంటున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా వందేభారత్ రైలు ఆపాలని రిక్వెస్ట్ చేశారు. ఈ క్రమంలో రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించి ఏలూరు రైల్వే స్టేళషన్‌లో స్టాప్ ఇచ్చారు. ఈ నిర్ణయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు .ఈ వందేభారత్ రైలు గురువారం మినహా వారంలో మిగతా ఆరు రోజులు సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడుస్తుంది. ఈ రైలు ఉదయం 5 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి.. మధ్యాహ్నం 1. 50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు ఇకపై ఆరు రైల్వే స్టేషన్లలో ఆగుతుంది.. వరంగల్, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమహేంద్రవరం స్టేషన్‌లలో ఆగుతుంది. ఈ వందేభారత్ ఉదయం 9.49 గంటలకు ఏలూరు స్టేషన్‌కు వచ్చి నిమిషం పాటూ ఆగుతుంది. అక్కడి నుంచి 9.50 గంటలకు బయల్దేరుతుంది. ఈ రైలు విశాఖ పట్నం నుంచి మధ్యాహ్నం 2.35 గంటలకు తిరుగు ప్రయా ణంలో బయల్దేరుతుంది. సాయంత్రం 5.54 గంటలకు ఏలూరు రైల్వే స్టేషన్‌కు వస్తుంది. అక్కడ ఒక్క నిషం పాటు ఆగి.. సాయంత్రం 5.55 గంటలకు ఏలూరు నుంచి బయల్దేరుతుంది. విశాఖపట్నం-సికింద్రా బాద్ మధ్య నడిచే వందేభారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ వస్తోంది.

# మహానంది క్షేత్రంలో విషసర్పాలు హల్‌చల్..! భయపెడుతున్న అడవి జంతువులు



నంద్యాల: జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రం మహానంది ఆలయ సమీపంలో నాగుపాము హల్ చల్ చేసింది.ఆలయ సమీపంలో నాగుపామును గుర్తిం చిన భక్తులు భయభ్రాంతులకు గురయ్యారు.విషయం తెలుసుకున్న ఆలయ అధికారులు అప్రమత్తం అయిన వెంటనే స్థానిక స్నేక్ స్నాచర్ మోహన్ సమాచారం ఇచ్చారు. గంట సేపు శ్రమించిన స్నేక్ స్నాచర్ నాగుపామును ఆలయ గాలి గోపరం ముఖద్వారం వద్ద నాగుపామును చాకచక్యంగా బంధించారు.ఆలయం ముందు నాగుపాము బుసలు కొడుతూ ఉండటాన్ని చూసిన భక్తులు ఓం నమశ్శివాయ, ఓం నమశ్శివాయ అంటు శివ నామస్మరణలు చేశారు.అనంతరము స్నేక్ స్నాచర్ మోహన్ నాగుపామును ఓక సంచిలో బంధించి సమీపంలో ఉన్న అడవిలో వదిలి పెటారు.దీంతో ఆలయ అధికారులు, భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. మహానంది ఆలయం చుట్టూ చిరుతలు పెద్దపులులు ఎలుగుబంట్లు తరచుగా తిరుగుతుండేవి. సీసీ కెమెరాలు ఈ విషయాల్లో స్పష్టంగా కనిపించాయి. ఇప్పుడు పెద్ద పెద్ద నాగుపాములుసైతంఆలయందగ్గరకు వస్తుండటంతో భక్తులు ఆందోళనకు గురవుతున్నారు.

# ప్రశాంత్ కిషోర్‌కు బిగ్ టాస్క్- శ్రీవారి దర్శనంతో



అమరావతి : ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. మంగళవారం నాడు 67,192 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 20,825 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.15 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 30 కంపార్ట్‌మెంట్లల్లో భక్తులు వేచివున్నారు. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 15 నుంచి 17 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు. తిరుమలలో శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తోన్నారు టీటీడీ అర్చకులు. తిరుమలలో జరిగే అతి ముఖ్యమైన తీర్థోత్సవాలలో ఒకటి రామకృష్ణతీర్థ ముక్కోటి. గోగర్భం డ్యామ్ పాయింట్ నుండి పాపవినాశనం వరకు యాత్రికులను తరలించేందుకు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయనుంది.ఈ తెల్లవారు జామున 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే యాత్రికులను ఈ తీర్థానికి అనుమతిస్తారు టీటీడీ అధికారులు. అక్కడ భక్తుల కోసం షామియానా, రేడియో బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా ప్రకటనలు, డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నప్రసాదం, మంచినీటి వసతిని కల్పించనున్నారు.సాయంత్రం పౌర్ణమి గరుడ సేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల మధ్య సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడ వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. భక్తులకు దర్శనమిస్తారు.ఈ రెండు పర్వదినాలను పురస్కరించుకుని.. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త, జన్‌సురాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ తిరుమలకు వచ్చారు. భార్యతో కలిసి ఈ తెల్లవారు జామున స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి సేవలో పాల్గొన్నారు. మంగళవారం రాత్రే ఆయన చెన్నై నుంచి తిరుమలకు చేరుకున్నారు.పద్మావతి అతిథి గృహంలో బస చేశారు. ఈ తెల్లవారు జామున శ్రీవారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రశాంత్ కిశోర్‌కు ఆలయ ప్రాంగణంలోని రంగనాయకులవారి మండపంలో టీటీడీ అర్చకులు వేదాశ్వీర్వచనాలు పలికారు. స్వామివారి శేషవస్త్రాన్ని బహూకరించారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు.ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో అడుగు పెట్టారు ప్రశాంత్ కిషోర్. దళపతి విజయ్‌కు చెందిన తమిళగ వెట్రీ కజగం పార్టీకి రాజకీయ వ్యూహకర్తగా వ్యవహరించనున్నారు. ఇదివరకే విజయ్‌తో ఆయన భేటీ అయ్యారు కూడా. చెన్నై పనైయూర్‌లో విజయ్ భేటీ అయ్యారాయన. సుమారు గంటకు పైగా ఈ సమావేశం కొనసాగింది.

# వైఎస్సీపీలో టీడీపీ ఎమ్మెల్యే తమ్ముడి చేరికకు బ్రేక్ .. ఆమె కారణంగానేనా..?



అమరావతి : నగరి నియోజకవర్గంలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. 2014,2019 వరుస ఎన్నికల్లో నగరి నియోజకవర్గం నుంచి వైసీపీ తరుపున సినీ నటి రోజా ఎమ్మెల్యేగా విజయం సాధించారు.2019 ఎన్నికల్లో పార్టీ కూడా అధికారంలోకి రావడంతో ఆమె జగన్ మంత్రివర్గంలో మంత్రిగాపని చేశారు. అయితే గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆమెతో పాటు, పార్టీ కూడా దారుణంగా ఓడిపోయింది. రోజాపై గాలి భాను ప్రకాష్ ఘన విజయం సాధించారు.ఇక్కడ వరకు బాగానే ఉన్నప్పటికీ, గాలి భాను ప్రకాష్ తమ్ముడు జగదీష్ ఇప్పుడు వైసీపీలో చేరడానికి రెడీ అయ్యారు. అన్నతో ఉన్న విభేదాల కారణంగా జగదీష్ వైసీపీలో చేరడానికి సన్నద్ధం అయ్యారు.దీనిలో భాగంగానే గాలి జగదీష్ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌తో భేటీ అయ్యారు. ఈ నెల 12న(బుధవారం) వైసీపీలో చేరాలని భావించారు. అయితే గాలి జగదీష్ పార్టీలో చేరితే రోజా సీటుకు ఎసరొస్తుందనే చర్చ సాగుతోంది.ఆమె వర్గం జగదీష్ రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలుస్తోంది. దీంతో జగదీశ్ చేరికకు తాత్కాలిక బ్రేక్ పడింది. రోజా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతోనే జగదీష్ చేరిక వాయిదా పడిందనే ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో జగదీష్ నగరి ఎమ్మెల్యే సీటు కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన చేరిక ఆగిందనే వాదన తెర మీదకు వస్తోంది.అయితే అలాంటిది ఏమీ లేదని వైసీపీ తెలిపింది. రోజా మద్దతుతోనే గాలి జగదీష్ వైసీపీలో చేరుతున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. గాలి జగదీష్ రాకను రోజా సైతం ఆహ్వానిం చారని, నగరిలో తిరిగి పార్టీ అధికారంలో తేవడమే లక్ష్యంగా అందరూ కలిసి పని చేస్తారని పార్టీ నాయకులు తెలిపారు. రోజా,జగదీష్ మధ్య ఎలాంటి పోటీ లేదని, ఆమె పార్టీ సీనియర్ నాయకురాలని, ఆమెకు పార్టీలో ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా పార్టీ తెలిపింది. మంచి రోజు చూసుకుని గాలి జగదీష్ పార్టీలో చేరుతారని పార్టీ వర్గాలు ప్రకటించాయి.

# ఏబీకి పదవి, అనూహ్య పరిణామం- మద్దతుగా టీడీపీ కేడర్..!



అమరావతి : కూటమి ప్రభుత్వంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గత ప్రభుత్వం టార్గెట్ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా దూరంగా ఉంచిన సీనియర్ ఐపీఎస్ ఏబీ వేంకటేశ్వర రావు వ్యవహారం ఇప్పుడు ప్రభుత్వంలో సంచలనంగా మారింది. సీఎం చంద్రబాబు ఆయనకు ఏపీ పోలీస్ హౌసింగ్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికీ ఆయన బాధ్యతలు తీసుకోలేదు. ఏబీవీకి మద్దతుగా టీడీపీ కేడర్ రంగంలోకి దిగింది. ఇంతకీ ఏం జరుగుతోంది..

**జగన్ హయాంలో :** సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వేంకటేశ్వర రావు 2014-19 చంద్రబాబు హయాంలో ఇంటలి జెన్స్ చీఫ్ గా పని చేసారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఏబీ వేంకటేశ్వర రావుకు రిటైర్ అయ్యే రోజు వరకు పదవికి దూరంగా ఉంచారు. ఏబీవీ సైతం జగన్ ప్రభుత్వం పైన పోరాటం చేస్తూనే ఉన్నారు. కోర్టు ఆదేశాలతో రిటైర్మెంట్ రోజున ఆయనను తిరిగి సర్వీసులోకి తీసుకుంటూ ఉత్తర్వులు ఇచ్చారు. అదే రోజున ఆయన పదవీ విరమణ చేసారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఏబీవీకి కీలక హెూదా కల్పించాలని టీడీపీ కేడర్ పార్టీ నాయకత్వం పైన పెద్ద ఎత్తున ఒత్తిడి తెచ్చింది.

**పదవి ఇచ్చినా :** ఇక, ఈ మధ్య కాలంలోనే ఏబీవీ కమ్మ సామాజిక వర్గ సమావేశంలో చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక.. చంద్రబాబు తాజాగా ఆయన ఏపీ పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ బాధ్యతలు అప్పగించారు. ఆయనతో పాటుగా మాజీ డీజీపీ ఠాకూర్ కు ఢిల్లీలోని ఏపీ భవన్‌కు ఇంఛార్జ్ గా సలహాదారు హెూదాలో నియమించారు. ఈ నియామకం ఏబీవీతో పాటుగా జగన్ వేధింపులకు గురైన వ్యక్తిగా మద్దతుగా నిలిచిన టీడీపీ కేడర్ కు నచ్చ లేదు. ఏబీవీకి ఇదేనా ఇచ్చే గౌరవం అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. ఏబీవీ పైన జగన్ హయాంలో నమోదు చేసిన కేసులను కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకు సమీక్షించటం కూడా పార్టీ శ్రేణులకు నచ్చ లేదు. ఆ తరువాతనే ఆయనకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు విడుదల అయ్యాయి. జగన్ కారణంగా వేధింపులకు గురైన వారికి ఇదేనా ఇచ్చే విలువ అంటూ పార్టీ శ్రేణులు మండిపడుతున్నారు.

**నిర్ణయం మారేనా :** ఏబీవీ కోసం టీడీపీని ఎన్నికల్లో గెలిపించేందుకు శక్తి మేర పని చేసిన కమ్మ సామాజిక వర్గంలోని ముఖ్యులు సైతం ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తున్నారు. దీంతో.. ఏబీవీకి పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, ఇప్పటి వరకు ఏబీవీ తన పదవి స్వీకరించ లేదు. ఈ పదవి ఏబీవీకి సరైనది కాదనే అభిప్రాయం టీడీపీ నేతల్లోనే వినిపిస్తోంది. ఈ పదవి లోనే కొనసాగించాలే క్యాబినెట్ హెూదా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తొలుత ఏబీవీకి ఆర్టీసీ ఛైర్మన్ ఇస్తారనే ప్రచారం సాగింది. అయితే, రిటైర్డ్ డీజీ తిరుమల రావుకు ఆ పదవి ఖరారు చేసారు. ఇక, ఇప్పుడు ఏబీవీ ఈ పదవి స్వీకరిస్తారా.. చంద్రబాబు తన నిర్ణయం పైన పునరాలోచన చేస్తారా అనేది పార్టీలో ఆసక్తి కర చర్చగా మారుతోంది.

రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM

# Protect your spine



The spine plays a crucial role in maintaining overall health, yet we often neglect itHow many of us get up in the morning and virtually struggle to get out of bed as the body feels sore, the neck remains stiff, knees wobble, shoulders and feet pain? In fact, the entire day is torturous. Such individuals run to doctors, seeking a magical cure for the pestilence. Unless the problem is genetic or hereditary, humans get afflicted with such disorders because of a deficient lifestyle, stress accumulated over a period of time and poor dietary habits. The vertebra and our skeletal frame are an extremely important part of the human body, which we ignore at our own peril.Therefore, a healthy spine leads to a healthy life. Do we recall when a child begins to walk, the preliminary baby steps are raising his/her thumbs; this is called the 'Merudanda Mudra'. The vertebra consists of a series of small bones which form the backbone or the spine, having several projections for articulation and muscle attachment, and a hole through which the spinal cord passes. The spine is the first identifiable structure that provides us with a shape and form rather than being a ball of cells without any differentiation. It keeps us upright, allows us to bend and twist and connects the different parts of our skeleton. Office goers are programmed – for making a living – to undertake a typical quotidian 9 to 5 routine, and several among them use computers for prolonged hours, or those professionals who are compelled to drive long distances to their places of work from their dwelling paces ought to necessarily know how to protect their backs, necks and hand muscles. Not only are these muscles to be protected and fortified but the tissues should be sufficiently strengthened.Such working men and women should be educated regarding deploying the correct posture. Many homemakers at times develop severe middle or lower back medical problems for a variety of reasons. Continuously undertaking repeated chores and even activities involving the handling of small or no weights, performed with an incorrect posture, can damage tissues and muscles, which causes irreparable damage to the back and neck. The afflicted suffer from the debility for years together in pain. Awareness about the structure of the spine and adopting the right postures along with simple strengthening stretches significantly helps to avoid these misadventures in one's life In the cases where these problems assume the shape of chronic disorders the patient suffering can be guided through simple stretching exercises under the supervision of a physiotherapist or an orthopaedic. To ameliorate the condition of those suffering from these debilitating health issues, the patients should take treatment for it. Those in particular suffering from spondylitis, frozen shoulder, middle and lower back problems, and knee problems benefit immensely upon undergoing the rehabilitation process and will certainly see visible dramatic changes in their lifestyle patterns and daily routines. Such programmes generally encompasses the techniques mentioned below with the required sensitivity to an individual's health condition:

# The comfort of relationships that need no validation

Let's free our relationships from the weight of constant maintenance, trusting that true bonds don't fade in silence but grow stronger in the depths of our affectionThis is a sequel to my column of last week, wherein I underlined the need for us to stay in touch with people to build a robust circle of love, care, and compassion around us. The article, which was lauded by many, also raised a slew of questions. What do people who don't genuinely find the time to make calls and retain personal connections in a tangible way do? They accepted the merits of what I had highlighted in the column but doubted if, in this age when generations are passing in a jiffy and the race to the finish line seems to go on forever, we could squeeze in little niceties like making a call or strengthening our links with people by going beyond pleasantries. I was even asked if I have been able to maintain relationships in the manner I had suggested.The answer is, "No, I haven't been able to keep pace with my growing connections," but there is something that I do in order to spare myself the guilt of not calling people as often as



I would like: keep them close to my heart even when there is prolonged silence, and when the opportunity to meet them or speak to them knocks, pick it up from where we had left off the last time, without complaints or frowns.Now, that's a different equation altogether, and not all are primed to keep up incognito relationships where love and care thrive even without regular check-ins. We look for reinforcements and reassurances, and when they aren't forthcoming, tend to blame it on the other for their lack of affinity. I have many connections where the foundations of the association are so firm and deep-rooted that no time or space can dislodge us from each other's lives. Months and years may pass, but when we meet, it is as if the bond has only grown stronger and our love for each other more pristine, untouched by the patina of time.Why can't we allow our social bonds the freedom to exist without yoking them to formalities? Why don't we come to terms with the fact that there is no lack of love, but each one of us is just bogged down by the demands of life in the fast lane?There is an unspoken comfort in relationships that do not demand constant validation. Some bonds flourish in silence, in the spaces between meetings, in the warmth that lingers even when words are absent. It is a reassuring truth that not all relationships require the crutch of routine communication to remain strong. Yet, the modern mind struggles to accept this form of connection, often mistaking silence for indifference and distance for detachment.In an age where instant responses are expected, where friendships are measured in the currency of texts and calls, we have begun to equate attention with affection and availability with authenticity. And when someone does not reach out as often as we desire, we assume they have relegated us to the margins of their lives.The expectation that relationships must be constantly tended to, like fragile saplings that require perpetual watering, stems from a fear of being forgotten. But relationships built on mutual respect and a deep-seated connection are not fragile; they are resilient. Perhaps, instead of lamenting the lack of frequent contact, we should cherish the moments when reconnections happen naturally, without resentment or reproach. True companionship does not wilt under the weight of time-it endures, sustained by the simple yet profound act of keeping someone close in thought and heart.So let us release our relationships from the burden of constant upkeep. Let us trust that genuine bonds, once formed, do not wither in silence but gather strength in the depths of our affection. And when the moment to reconnect arrives, let it be a celebration of love that time could never diminish. This, perhaps, is the only way we can realign our relationships with the changing world.

# A push for AI and defence

The Prime Minister Modi's France visit underscores a shared vision on technological innovation and global stability Prime Minister Narendra Modi's visit to France marked a significant chapter in Indo-French relations, focusing on advancements in artificial intelligence (AI), defence collaboration and honouring shared historical ties. AI Action Summit co-hosted by President Emmanuel Macron and Prime Minister Modi convened global leaders, tech industry executives and researchers to deliberate on the ethical deployment of AI and its potential benefits for the society. The summit aimed to position France and India at the forefront of the AI revolution, emphasising the need for responsible and democratic AI governance. Notable outcome of the summit was the announcement of the 'Current AI' partnership, a public-interest initiative with an initial investment of $400 million. This partnership seeks to pro-



vide open-source access to databases, software, and tools for trusted AI actors, promoting the use of AI in addressing global challenges such as healthcare and environmental sustainability.In a groundbreaking development, France is in advanced discussions to procure India's domestically developed Pinaka multi-barrel rocket launcher system. This potential deal signifies a shift in defence dynamics, as it would be the first instance of one of India's major arms suppliers purchasing Indian-made weaponry. The Pinaka system, with a range of up to 90 km, has been demonstrated to a French delegation and met with positive feedback. During his visit, Prime Minister Modi paid tribute to Indian soldiers who sacrificed their lives in the World Wars by visiting the Mazargues War Cemetery in Marseille. This gesture underscored the deep historical ties between India and France and highlighted the shared values and sacrifices that bind the two nations. The visit also marked a milestone in diplomatic outreach with the inauguration of India's first consulate in Marseille. This move is expected to bolster bilateral relations, facilitate consular services for the Indian diaspora, and enhance cultural and economic exchanges between the two countries. Prime Minister Modi and President Macron reviewed progress on the Horizon 2047 Roadmap, an initiative launched in 2023 to chart the course of Indo-French relations up to 2047. The roadmap focuses on collaboration in key sectors such as nuclear energy, defence and technology, aiming to strengthen the strategic partnership between the two nations. Engaging in global AI dialogues and partnerships positions India to harness AI for public good, addressing challenges in healthcare, agriculture and education. The prospective sale of the Pinaka system to France not only boosts India's defence exports but also signifies international recognition of India's indigenous defence manufacturing capabilities. The inauguration of the consulate in Marseille and the review of the Horizon 2047 Roadmap reflect India's commitment to deepening bilateral ties with France, fostering cooperation across various sectors.

# Trump's 'America first' policy causes chaos

As Donald Trump embarks on his second term as the US President, the nation faces a turbulent landscape of climate disasters and economic uncertaintyOne of the first executive orders signed by Donald Trump after his inauguration as US President was the withdrawal from the Paris Climate Accord, overlooking a whole lot of climate disruptions that the country has faced since his election campaign. At least 335 human deaths were attributed to Hurricane Beryl and Hurricane Milton, making 2024 the deadliest hurricane season in the continental US since 2005. What followed each time was damaged buildings, roads and bridges and power outages for several days, forcing people to live without electricity for days and weeks. The year 2025 welcomed the US with unprecedented snowfall in the central and eastern part forcing the shifting of Trump's second term inauguration indoors, and a week earlier, catastrophic wildfires ravaged the Los Angeles region in the western part of the country.The fire lasted for ten days and climate experts have attributed it to strong Santa Ana winds and extremely dry weather making forest vegetation readymade fuel. Los Angeles fire killed at least 25 persons, damaged more than 15,000 structures and ravaged more than 200 square km area. 60,000 persons including Hollywood stars left home for safety. The largest fire in the region the Palisades and Eaton have continued to burn for ten days. After El Nino and neutral weather conditions, La Nina arrived and pushed the storm back to the northern part of the US making the northern part wetter than usual and the southern part drier than usual. Santa Ana winds common in January and February in the region have been aggressive with wind speeds up to 120 km per hour.This made damage control difficult. The temperature contrast between cooler inland areas (southern California deserts) and warmer coastal areas is the recipe for these winds. The extent of dryness of the area can be understood by the fact that the last half-inch of rain received in the region was only a year ago. In his America First policy, Trump has been continuously announcing to increase tariffs on goods imported from Canada, Mexico, China and several more. He has also named Brazil and India among the countries that harm the US, through their tariffs. Trump's action has the potential to initiate a trade war among countries and impact many developing economies.He has offered two million federal workers the option to resign but get paid till September 2025, in his effort to cut the federal workforce and push out those who do not support his political agenda.Though federal law has long protected civil servants from pressure and political interference, yet President is testing his power. The process of deportation of illegal immigrants has started in a big way. Search for other undocumented immigrants is aggressively going on. Religious places like Gurudwaras have been searched in New York and New Jersey, at the cost of antagonising Sikh and other religious groups. He has also said that he will hold some in Guantanamo Bay away from legal and social services and support. Some of these migrants are so bad that countries cannot be trusted to hold them back. Time will tell whether Trump's agenda to bring manufacturing back to the US would succeed in the absence of a labour force that is largely being deported/ housed in Guantanamo Bay where 30,000 beds are being added to expand the government's detention capacity. Renaming the Gulf of Mexico as the Gulf of America would hardly carry any meaning, but it can irritate a neighbouring country and may be a spoilsport in their relationship. Donald Trump wants Canada to become the 51st state of the USA and his justification is that the US is the only country Canada shares its boundary along the land and makes it secure. The countries have a free trade agreement and Canada takes full advantage of it. Further Trump has expressed to take over the Panama Canal from Panama and purchase Greenland from Denmark for strategic reasons and security of the USA.These steps are needed to have a check over growing Chinese control on trade with Latin American countries. Greenland is approachable by China from the Arctic side, while the Panama Canal is crucial for Chinese ships to cross from the Atlantic Ocean to the Pacific Ocean, which provides a



shorter route for trade to all countries in South America. The taking over of the Panama Canal and Greenland can have serious environmental fallout. World Meteorological Organisation (WMO) secretary-general Celeste Saulo, while addressing the 150th Foundation Day celebration of the Indian Meteorological Department referred average global temperature rise of 1.55 degrees Celsius in 2024 over the preindustrial period and she termed it as a "very grave danger" and called for decisive climate action in 2025 and speed up the transition to renewable energy. Trump has again withdrawn from the Paris Climate Accord and prioritised energy self-sufficiency through domestic drilling and exploration of oil and natural gas with the sole justification of cutting the cost of energy and thereby bringing down inflation.It is feared that the gains achieved by Biden through the Inflation Reduction Act (IRA) 2022, where $369 billion was invested in clean energy initiatives and that also created jobs in the US, will be dismantled. He has declared a National Energy emergency, a first in US history, which may lead to the suspension of environmental rules and grant permission for mining projects. He has halted the lease of federal water for offshore wind farms and called for shutting wind turbines that cause wildfire.The prohibition on drilling of oil and gas in Polar Bear Wildlife Sanctuary in Alaska has been lifted. It will not only threaten the life of wildlife species but would accelerate the melting of ice in the region, causing undue concern such as sea level rise etc. Why US is keeping an eye on Greenland? It has a history. Immediately after World War II, they planned there to build 600 nuclear missile bases to be mounted on a train riding 3000 km of track.It never took off. In the late 1950s and early 1960s US Army made a camp there for the 'Project Iceworm'. A small nuclear reactor was brought to power the camp. Once they realized after a few years that the project was not feasible, they gave up but left a lot of nuclear waste water at the camp. They also left thousands of litres of diesel fuel in the middle of Greenland's ice sheet, expecting that it would remain buried in the ice forever. But climate change happened, the planet has warmed and ice has melted.It has the potential to contaminate water in Greenland. While China has deployed its vast foreign exchange reserve to secure long-term control over strategic minerals critical for advanced technologies in the defence sector, climate change etc. in resource-rich nations like copper and cobalt from Congo and Peru, nickel from Indonesia and lithium from Argentina, the Trump administration is looking to counter it by accessing rare earth and critical mineral deposits in Greenland.The southern pointed mountains of Greenland are gold belts, which is another temptation for the new US administration. Panama Canal, an engineering marvel constructed in 1913 enables ships to cross from the lower water level of the Atlantic to the higher water level of the Pacific Ocean, saving the costs and journey time in trades. A dam was built on river Cagres and water was impounded in Gatun Lake, where ships pass.The level of water in Gatun is managed through gates. With the rising water level ships from the Atlantic side gain height and sail towards the Pacific. The flow of water in River Cagres and many other rivers from Amazon forests has been depleted due to massive degradation and deforestation. Panama Canal efficiency is lowered and hardly half the ships can cross. Trump should strive to conserve river catchments, rather than owning the Panama Canal.

# The US humanitarian legacy under siege

USAID faces an existential crisis as the Trump administration's aggressive restructuring and Elon Musk's vocal opposition threaten its very survival USAID, long regarded as a pillar of American humanitarian aid and soft power, now finds itself embroiled in an existential crisis that threatens its very survival. Founded in 1961 by President John F Kennedy, the agency has historically been at the forefront of global development efforts, providing critical support in areas such as food security, healthcare, and economic development. Over the decades, USAID has built a complex legacy—on one hand, saving millions of lives through vaccination programmes, disaster relief, and poverty alleviation initiatives, while on the other, facing criticism for allegedly serving as a tool for American political influence and intervention abroad.Now, under the Trump administration's aggressive restructuring plans and the unexpected involvement of billionaire entrepreneur Elon Musk, USAID's future hangs precariously in the balance.At the centre of this upheaval is the Department of Government Efficiency (DOGE), a newly created federal body with a mandate to streamline government operations by cutting budgets, eliminating inefficiencies, and reducing the federal workforce.With its expansive global footprint and substantial funding, USAID has become a prime target. The Trump administration, which has already frozen the majority of foreign aid programs, is pushing to either drastically curtail USAID's




power or absorb it into the State Department—an action that would effectively end its independent operation.The situation reached a boiling point when DOGE agents attempted to force their way into USAID's Washington, DC headquarters, leading to a tense standoff with security personnel. Eventually, the agents gained access to USAID's control systems, locked out employees, and combed through internal communications. Allegations have since surfaced that DOGE operatives were attempting to seize classified documents, though the department has denied any wrongdoing. The ease with which USAID's offices were infiltrated has raised troubling concerns about the security of other government institutions. Elon Musk, known for his ventures in electric vehicles, space exploration, artificial intelligence, and social media, has emerged as one of USAID's most vocal critics.He has publicly labelled the agency a "criminal organisation" and a "viper's nest" of corruption, accusing it of funding radical leftist causes and supporting groups that oppose American interests.Musk has called for the complete dismantling of USAID, arguing that American taxpayers should not be footing the bill for foreign aid that, in his view, does not serve the nation's interests. While President Trump has not explicitly endorsed Musk's rhetoric, sources within the administration suggest that his views have influenced internal discussions about USAID's future.Signs of this shift are already visible—nearly 100 USAID employees have been placed on administrative leave, including two security officers who attempted to prevent DOGE's entry. Additionally, the agency's website and official X (formerly Twitter) account have been taken offline, signalling that a fundamental transformation is underway. If these trends continue, USAID's six-decade existence may soon come to an unceremonious end.The ramifications of this crisis extend far beyond the political infighting in Washington, DC USAID operates in over 50 countries, funding programs that provide clean water, healthcare, sanitation, and ed munities. At the same time, India has increasingly scrutinised foreign-funded NGOs, with the Modi administration tightening restrictions on organisations perceived as meddling in domestic affairs.In this light, a reduced USAID presence may align with India's push for self-reliance. Moreover, as the US pulls back from global aid commitments, India may see an opportunity to expand its influence in South Asia, filling the void left by Washington's retreat. The broader question at stake is what role the United States intends to play in the world moving forward. Should it continue investing in foreign aid as a means of exercising global leadership, or should it prioritise a more insular, America-first approach? Supporters of USAID argue that America's strength is not merely derived from military power but also from its ability to assist those in need.A retreat from humanitarian efforts would create a vacuum that rival powers—especially China—are eager to exploit. Beijing has already made significant inroads through its Belt and Road Initiative, offering infrastructure financing and economic partnerships to nations that might otherwise have sought aid from Washington. If the US abandons its foreign aid commitments, it risks ceding valuable influence to geopolitical competitors.The coming months will determine whether USAID's fate is sealed or if political resistance will salvage some version of the agency. What is certain, however, is that this is not just a bureaucratic dispute—it is a battle over the values that America chooses to uphold. If humanitarian aid is sacrificed in favour of a purely transactional foreign policy, the consequences will reverberate not only in the nations that once relied on US assistance but within America itself.The world is watching, and history will judge whether this moment signifies the decline of American global responsibility or the dawn of a more ruthless, self-serving era in US foreign policy.










# అర్ధరాత్రి.. భారత జట్టులో భారీ మార్పులు: పిడుగులాంటి వార్త



ప్రతిష్ఠాత్మకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కు గడువు సమీపిస్తోంది. ఈ నెల 19వ తేదీన ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కానుంది. మార్చి 9వ తేదీ వరకు కొనసాగుతుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య దేశం పాకిస్తాన్‌ను తలపడనుంది న్యూజిలాండ్. మార్చి 9వ తేదీన ఫైనల్ మ్యాచ్ ఉంటుంది.

**దుబాయ్ వేదికగా..**

భారత్ సహా ఎనిమిది దేశాలు- పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఇందులో తలపడనున్నాయి. భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ కూడా తటస్థ వేదిక దుబాయ్‌లో జరుగనున్నాయి. మిగిలినవి- కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో షెడ్యూల్ అయ్యాయి.

**15- ప్లేయర్స్ టీమ్‌లో..**

గ్రూప్-ఏలో భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, పాకిస్తాన్.. గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. ఇప్పటికే అన్ని దేశాల బోర్డులు కూడా తమ జట్లను ప్రకటించాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడబోయే భారత జట్టును బీసీసీఐ ఇదివరకే వెల్లడించిన విషయం తెలిసిందే. మొత్తం 15 మంది ప్లేయర్లతో కూడిన జట్టు ఇది. రోహిత్ శర్మ కేప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వైస్ కేప్టెన్‌గా అపాయింట్ అయ్యారు.

**భారీ మార్పులు చేర్పులు..**

ఇప్పుడీ జట్టులో భారీ మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి. జట్టు స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా వైదొలిగాడు. వెన్ను నొప్పి కారణంగా ఈ ప్రిస్టేజియస్ ట్రోఫీ నుంచి తప్పుకోవాల్సొచ్చిందతనికి. ఈ విషయాన్ని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. వంద శాతం ఫిట్‌నెస్‌తో లేడని పేర్కొంది.

**హర్షిత్ రాణాకు చోటు..**

బుమ్రా స్థానంలో హర్షిత్ రాణాకు చోటు లభించింది 15 మంది సభ్యులు గల టీమిండియా స్క్వాడ్‌లో. ఇటీవలే ఇంగ్లాండ్‌తో ముగిసిన టీ20 సిరీస్, తొలి రెండు వన్డేల్లో రాణించాడు రాణా. ఇంగ్లాండ్‌పై తొలి వన్డేలో ఏడు ఓవర్లల్లో మూడు వికెట్లు పడగొట్టిన విషయం తెలిసిందే. అదే అతని డెబ్యూ వన్డే ఇంటర్నేషనల్ కూడా. రెండో వన్డేలో ఒక వికెట్ తీసుకున్నాడు. అటు ఐపీఎల్, రంజీల్లో నిలకడగా రాణిస్తోండటంతో రాణాకు చోటు దక్కింది.

**యశస్వి జైస్వాల్ కూడా..**

డాషింగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పుకొన్నాడు. రిజర్వ్ ప్లేయర్‌గా మాత్రమే జట్టులో ఉంటాడు. ఇప్పటికే మహ్మద్ సిరాజ్, శివందుబే నాన్ ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో ఉన్నారు. ఇప్పుడు తాజాగా వారితో జత కట్టాడు యశస్వి జైస్వాల్. గాయం గానీ, అనారోగ్యానికి గానీ గురికాకపోయినప్పటికీ- దుబాయ్ పిచ్‌ను దృష్టిలో ఉంచుకుని బౌలర్‌ను తీసుకోవడమే దీనికి కారణం.

**మిస్టరీ స్పిన్నర్‌కు చోటు..**

జైస్వాల్‌కు బదులుగా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకున్నట్లు వెల్లడించింది బీసీసీఐ. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు వరుణ్ చక్రవర్తి. అటు టీ20ల్లో గానీ, ఇటు తొలి రెండు వన్డేల్లో గానీ ఇంగ్లాండ్ బ్యాటర్లను బాగా ఇబ్బంది పెట్టిన బౌలర్ అతనే. ఇదే ఫామ్‌ను ఛాంపియన్స్ ట్రోఫీలోనూ కంటిన్యూ చేయగలడని బీసీసీఐ అంచనా వేసింది.

# బాగా ఆడినా తప్పించారు సార్.. కచ్చితంగా తిరిగొస్తా: ముంబయి కెప్టెన్

నాలో ఇంకా క్రికెట్ మిగిలే ఉంది'.. అంటూ టీమిండియాలో తాను తిరిగి స్థానం దక్కించుకుంటానని ఆశాభావం వ్యక్తం చేశాడు అజింక్య రహానే. ప్రస్తుతం దేశవాళీ క్రికెట్ లో ఫుల్ ఫామ్ లో ఉన్న అతడు.. తాజాగా రంజీ ట్రోఫీలో ముంబయి జట్టును సెమీస్ కు తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే అతడు తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ గురించి మాట్లాడాడు. అలానే ముస్తాక్ అలీ ట్రోఫీతో పాటు ప్రస్తుతం జరుగుతోన్న రంజీలో పరుగులు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పాడు."దేశవాళీ క్రికెట్‌లో నా బ్యాటింగ్ ప్రదర్శనపై సంతృప్తిగానే ఉన్నాను. అంతర్జాతీయ క్రికెట్ లోకి మళ్లీ వస్తానని ఆశిస్తున్నాను. కానీ అది నా పరిధిలో లేని విషయం. అంతా సెలక్టర్లపైనే ఉంటుంది. గత డబ్ల్యూటీసీ ఫైనల్‌లో నేను బానే ఆడినప్పటికీ.. ఆ తర్వాత తప్పించారు. సెంచరీ కూడా బాదాను. ఏదేమైనా నేషనల్ టీమ్ తరఫున ఆడే అవకాశం కోల్పోయినప్పుడు దేశవాళీ క్రికెటే నన్ను ఆదరించింది.అందుకే దీని కోసం ఏదైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నా. నాలో ఇంకా క్రికెట్ మిగిలే ఉంది. జూన్ లో ఇంగ్లాండ్ తో ఐదు టెస్టుల సిరీస్ జరగనుంది. కాబట్టి ఏదైనా జరగొచ్చు. ప్రస్తుతానికి రంజీ సెమీస్ పైనే ఫోకస్ పెట్టా" అని రహానె వెల్లడించాడు.దేశవాళీ క్రికెట్ లో రహానె గత పది మ్యాచుల్లో ఓ సెంచరీ, మూడు 90 ప్లస్, ఒక 80 ప్లస్ స్కోర్ చేశాడు. రంజీలో ముంబయి కెప్టెన్ గా సెంచరీ బాది తన జట్టును సెమీస్ కు తీసుకెళ్లాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్ లోనూ అతడికి నిలకడ ఆటగాడిగా పేరుంది. ఆ మధ్య ఆస్ట్రేలియా పర్యటనలో తాత్కాలిక కెప్టెన్ గా జట్టుకు విజయాన్ని కూడా అందించాడు.

# 'అఖండ-2'లో యాక్షన్ సంచలనం 'డెడ్ లీ దత్'!



గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య 'అంఖడ-2' పాన్ ఇండియాలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. సీక్వెల్ లోబాలయ్య శివ తాండవం ఊహకి కూడా అందని విధంగా బోయపాటి డిజైన్ చేసారు. బాలయ్య మాస్ ఇమేజ్...అఖండతో పాన్ ఇండియాలో క్రియేట్ అయిన బజ్ నేపథ్యంలో పార్ట్ 2 మరింత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఓ విలన్ గా ఆదిపినిశెట్టిని ఫైనల్ చేసారు.బాలయ్య- ఆది మధ్య ఓ భారీ యాక్షన్ సన్నివేశాన్ని కూడా చిత్రీకరిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. సినిమాకే ఈ ఫైట్ సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అంచనాలున్నాయి. దీంతో ఆది నే మెయిన్ విలన్ గా అంతా భావిస్తున్నారు. అయితే బోయపాటి అంతకు మంచి ప్లాన్ చేస్తున్నాడని గెస్ చేయలేకపోతున్నారు. తాజాగా ఈ ప్రాజెక్ట్ లోకి బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ని తీసుకొస్తున్నట్లు వినిపిస్తుంది. ఇందులో అసలైన ప్రతి నాయకుడి బాధ్యతలు దత్ కి అప్పగిస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం సంజయ్ దత్ తో బోయపాటి సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దత్ ఎంట్రీ కనుక ఖాయమైతే? విలన్ పాత్ర మామూలుగా ఉండదు. సాధారణ నటీనటుల్నే బోయపాటి యాక్షన్ సన్నివేశాల్లో ఓ రేంజ్లో లాంచ్ చేస్తుంటారు. ఇది బోయపాటికి మాత్రమే చెల్లింది. అలాంటింది సంజయ్ దత్ లాంటి యెగ్రసివ్ నటుడితో ఇంకే రేంజ్లో అద్భుతాలు సృష్టిస్తాడో చెప్పాల్సిన పనిలేదు. బాలయ్య-సంజయ్ దత్ మధ్య వార్ పీక్స్ లోనే ఉంటుంది.సంజయ్ దత్ ఇప్పటి వరకూ రెండు తెలుగు సినిమాలే చేసారు. 1998లో నాగార్జున హీరోగా నటించిన 'చంద్రలేఖ'లో నటించారు. ఆ తర్వాత మళ్లీ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన బాలీవుడ్ రీమేక్ 'జంజీర్' లో నటించారు. తెలుగులో 'తుఫాన్' గా రిలీజ్ అయింది. ఆ తర్వాత మళ్లీ దత్ తెలుగు సినిమా చేయలేదు. పాన్ ఇండియా చిత్రం 'కేజీఎఫ్ 2' లో విలన్ గా నటించారు. అదే దత్ చివరి సౌత్ చిత్రం. మళ్లీ 'అఖండ2' లో విలన్ అంటూ ప్రచారం తో సంజయ్ దత్ పేరు నెట్టింట మారు మ్రోగిపోతుంది.

# హీరోలపై నేషనల్ క్రష్ మనసులో మాట!



నేషనల్ క్రష్ రష్మిక మందన్న నేడు పాన్ ఇండియాలో ఓ సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో ఎంతో మంది హీరోలతో కలిసి పనిచేసింది. చాలా తక్కువ సమయంలోనే పాన్ ఇండియా హీరోయిన్ అయింది. కేవలం ట్యాలెంట్ తోనే అమ్మడు ఎదిగిందన్నది వాస్తవం. తనదైన చలాకీతనం..పాత్రల్లో పరకాయ ప్రవేశం ఇలా ప్రతీది రష్మికని అగ్ర స్థానంలో కూర్చబెట్టాయి. టాలీవుడ్ లో ఛలో తో లాంచ్ అయింది. అందులో నాగశౌర్యకి జోడీగా నటించింది.అక్కడ నుంచి అమ్మడి కెరీర్ వెనక్కి తిరిగి చూడకుండా సాగిపోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా రష్మిక తన కోస్టార్స్ లో కొంత మంది గురించి ఇంతకాలం మనసులో దాచేసుకున్న మాటల్ని బటయట పెట్టింది. అవేంటో ఆమె మాటల్లోనే.. అల్లు అర్జున్‌తో తన ఎనర్జీ పర్‌ఫెక్ట్‌గా మ్యాచ్ అవుతుందంది. బన్నీతో నటించడం ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపింది. అలాగే రణవీర్ సింగ్ కు..తనకు నాన్సెన్స్ అంటే అస్సలు నచ్చదంది.కేవలం పాత్రల గురించి తప్ప ఇతర విషయాలు ఏవీ మాట్లాడుకోమని తెలిపింది. ఇద్దరు చాలా ప్రొఫెషనల్ గా ఉంటారంది. అలాగే విక్కీ కౌశల్ ని అద్భుతమైన వ్యక్తిగా అభివర్ణించింది. ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొంది. ఆయనతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపింది. అలాగే ఇతర హీరోల గురించి మాట్లాడుతూ, తాను నటించిన సినిమాల్లో హీరోలంతా ఎంతో కంపర్ట్ గా ఉంటుందని ,ఎలాంటి సన్నివేశాలైనా తేలిగ్గా చేయడంలో సహకరించారంది.వాళ్లు అలా మద్దతివ్వడంతోనే హీరోయన్ గా మరిన్ని అవకాశాలు అందుకుంటున్నాని తెలిపింది. అందరూ తనతో ఎంతో స్నేహభావంతో ఉంటారంది. వారెవరూ కూడా ఎదుట వారికి ఇబ్బంది కలిగించే స్వభావం కలవారు కాదంది. రష్మిక నటించిన బాలీవుడ్ చిత్రం ఛావా ఫిబ్రవరి 14న భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారంలో భాగంగానే ఈ విషయాలన్నిపంచుకుంది.

# ఆరంజ్ అందాల మీనూ ని చూశారా!



2021లో 'ఇచట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. మొదటి సినిమా కమర్షియల్‌గా నిరాశ పరచినా ఆ తర్వాత ఖిలాడి, హిట్ 2 సినిమాల్లోనూ ఆఫర్లు దక్కించుకోవడం ద్వారా టాలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకుంది. గత ఏడాది ఈ అమ్మడికి అత్యంత కీలకమైన సంవత్సరంగా చెప్పుకోవచ్చు. 2024 ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించిన విషయం తెల్సిందే.గుంటూరు కారం సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన ఆ తర్వాత వచ్చిన సినిమాలతో మీనాక్షి చౌదరికి మంచి గుర్తింపు లభించింది. ముఖ్యంగా ఏడాది చివర్లో వచ్చిన 'లక్కీ భాస్కర్' సినిమా భారీ విజయాన్ని తెచ్చి పెట్టింది. ఆ తర్వాత వచ్చిన మట్కా, మెకానిక్ రాకీ సినిమాలు సైతం మీనాక్షి చౌదరిని ప్రేక్షకులకు మరింత చేరువ చేశాయి. గత ఏడాది చేసిన సినిమాలన్నీ ఒక ఎత్తు అయితే 2025 సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మరో ఎత్తు. వెంకటేష్ తో కలిసి నటించిన మీనాక్షి చౌదరికి కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయం దక్కింది. రూ.300 కోట్ల వసూళ్లు సాధించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మీనాక్షి చౌదరి ఫుల్ బిజీ కాబోతుంది.సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో మీనూ పాత్రలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించి మెప్పించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. సోషల్ మీడియాలోనూ ఈ అమ్మడి క్రేజ్ విపరీతంగా పెరిగింది. తాజాగా మీనాక్షి చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆరంజ్ కలర్ ఔట్ ఫిట్‌లో మీనాక్షి చౌదరి నడుము ఒంపులు చూపిస్తూ నాభి అందాలతో మతి పోగొడుతోంది. ఈ రేంజ్ అందంగా ఉండటం వల్లే మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో కిరీటాన్ని సొంతం చేసుకుంది.సాధారణంగా ముద్దుగుమ్మలు అందాల కిరీటం దక్కించుకుంటే హీరోయిన్‌గా రాణించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. మీనాక్షి చౌదరి ఆ అరుదైన జాబితాకి చెందుతుంది. ఫెమినా మిస్ ఇండియాలో నెగ్గిన తర్వాత సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి మెల్ల మెల్లగా నిలదొక్కుకుని వస్తుంది. ఈమధ్య కాలంలో ఈ అమ్మడు చేసిన సినిమాలు విజయాన్ని సొంతం చేసుకోవడంతో మరింత బిజీ కానుంది. ఈ ఏడాదిలో ఈమె ఖాతాలో స్టార్ హీరోల సినిమాలు పడే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి నవీన్ పొలిశెట్టి హీరోగా నటిస్తున్న ఒక సినిమాలో నటిస్తోంది. తమిళ్‌లోనూ ఈ అమ్మడు ఒక సినిమాను చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఈ ఏడాదిలో మీనాక్షి చౌదరి నుంచి మూడు నాలుగు సినిమాలు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM